


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 17-08-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 294 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## అటల్‌జీ ఆలోచనలు
# సజీవమే
### వాజ్‌పేయికి రాష్ట్రపతి, ప్రధాని నివాళి

న్యూఢిల్లీ : బీజేపీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి తొలి వర్ధంతి సందర్భంగా రాష్ట్రపతి, ప్రధాని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని వాజ్‌పేయి తరువాయి 2లో..

## సైమా 2019 టాలీవుడ్ విజేతలు వీరే!

- ముఖ్య అతిథి మెగాస్టార్ చిరంజీవి
- రంగస్థలం సినిమాకు అత్యధిక అవార్డులు




న్యూఢిల్లీ: దక్షిణాది సినీ రంగాల్లో ప్రతిష్టాత్మకంగా భావించే సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) కార్యక్రమాన్ని ఈ ఏడాది ఖతర్‌లోని దోహాలో నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ఆగస్టు 15న ప్రారంభమైంది. తొలి రోజు తెలుగు, కన్నడ పరిశ్రమలకు సంబంధించిన అవార్డులను ప్రకటించారు.

ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టాలీవుడ్ అవార్డ్స్‌లో అత్యధిక అవార్డులతో రంగస్థలం సత్తా చాటింది.

***సైమా అవార్డ్స్ 2019 విజేతలు***

ఉత్తమ చిత్రం : మహానటి
ఉత్తమ దర్శకుడు : సుకుమార్ (రంగస్థలం)
ఉత్తమ నటుడు : రామ్‌చరణ్ (రంగస్థలం)
ఉత్తమ నటి : కీర్తి సురేష్ (మహానటి)
విమర్శకుల ప్రశంసలు అందుకున్న నటుడు :
విజయ్ దేవరకొండ ( గీత గోవిందం)
విమర్శకుల ప్రశంసలు అందుకున్న నటి : సమంత (రంగస్థలం)
ఉత్తమ సహాయ నటుడు : రాజేంద్ర ప్రసాద్ ( మహానటి)
ఉత్తమ సహాయ నటి : అనసూయ (రంగస్థలం)
ఉత్తమ హాస్య నటుడు : సత్య (ఛలో)
ఉత్తమ విలన్ : శరత్ కుమార్
(నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా)
ఉత్తమ సంగీత దర్శకుడు : దేవీ శ్రీ ప్రసాద్ (రంగస్థలం)
ఉత్తమ గేయ రచయిత : చంద్రబోస్
(ఎంత సక్కగున్నవవే - రంగస్థలం)

తరువాయి 2లో..

## అరుణ్ జైట్లీ ఆరోగ్య పరిస్థితి విషమం



న్యూఢిల్లీ : కిడ్నీ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటూ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఈనెల 9న ఆస్పత్రిలో చేరిన జైట్లీకి సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ఎయిమ్స్‌లో చేరినప్పటి నుంచి జైట్లీ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ శుక్రవారం ఉదయం జైట్లీని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వాకబు చేశారు. కాగా నరేంద్ర మోదీ తొలి సర్కార్‌లో పలు కీలక శాఖలు నిర్వహించిన 66 సంవత్సరాల జైట్లీ అనారోగ్య కారణాలతో 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయని సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో జైట్లీ వైద్య చికిత్స నిమిత్తం అమెరికాలో ఉండటంతో పీయూష్ గోయల్ ఆయన స్థానంలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మోదీ ప్రభుత్వం రెండోసారి పాలనా పగ్గాలు చేపట్టిన అనంతరం తన ఆరోగ్య పరిస్థితి సహకరించనందున తాను ప్రభుత్వంలో, క్యాబినెట్‌లో ఎలాంటి బాధ్యత నిర్వహించలేనని అరుణ్ జైట్లీ ప్రధానికి లేఖ రాశారు.

## రాజకీయాలు పక్కనపెట్టి
# అందరూ ఏకం కావాలి
### కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే .. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



కోల్‌కతా : జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, ఎప్పటికీ అలాగే ఉంటుందని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు నొక్కి చెప్పారు. దేశ భద్రత విషయంలో రాజకీయ విభేదాలను పక్కనపెట్టి అందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్‌లోని విశ్వభారతి యూనివర్శిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం లభించి 72 సంవత్సరాలు పూర్తైంది. ఇప్పుడైనా మనం ఆలోచించాలి. జనాభా పరంగా అతి పెద్దదేశమే, కానీ కానీ మనకు భూములు సరిగ్గాలేవు. ఇంత పెద్ద దేశం ఇంకా దిగుమతి చేసుకున్న ఆహార పదార్థాలపై ఆధారపడడం సరికాదు. స్వదేశీ ఆహార పరిజ్ఞానంపై ఆధారపడాలి. అలాగే జనాభాను కూడా నియంత్రించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం సందర్భంగా ప్రధాని మోదీ తన ప్రసంగంలో జనాభా విస్ఫోటకంపై ఆందోళన వ్యక్తం చేసిన తెలిసిందే. దీన్ని దృష్టిలో ఉంచుకొనే వెంకయ్యనాయుడు పై వ్యాఖ్యలు చేశారు. మరోవైపు సంస్కరణలు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ హయాంలోనే ప్రారంభమయ్యాయని, అప్పుడే విశ్వవ్యాప్తంగా భారత్‌ను అమితంగా గౌరవించేవారని తెలిపారు. ఆయన పాలనలో ప్రభుత్వంలో ఓ పద్ధతి ప్రకారం మార్పులు తెచ్చారని, ప్రజల జీవన ప్రమాణాలను పెంచారని వెంకయ్యనాయుడు తెలిపారు.

## గంగానదికి ప్రక్షాళన చేపట్టండి



కాన్పూర్: గంగానది ప్రక్షాళనలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో నిర్వహించనున్న గంగా సమ్మేళన్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొననున్నారు. ఉత్తరాఖండ్‌లోని గోముఖ్ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని గంగాసాగర్ వరకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారిక వర్గాల సమాచారం. దీనిపై ఇంకా తేదీ ఖరారు కాకపోయినా సన్నాహక ఏర్పాట్లు మాత్రం చేస్తున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కాన్పూర్ ఐఐటీలో తరువాయి 2లో..

## మరోసారి ఉగ్ర గోదారి

### ఎగువ ప్రాంతాల్లో వర్షాలే కారణం
### కాఫర్ డ్యామ్ వద్ద వరద ఉద్ధృతి
### పలు గ్రామాలకు స్తంభించిన రాకపోకలు



రాజమహేంద్రవరం: గోదావరి నదికి మళ్లీ వరదనీరు పోటెత్తుతోంది. ముంపు ప్రాంతాలు పూర్తిగా కోలుకోకముందే మరోసారి గోదారి ఉగ్రరూపం దాల్చుతోంది. రాష్ట్రంలో వర్షాలు లేకపోయినా.. ఎగువ నుంచి ప్రవాహం పోటెత్తుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం 41 అడుగులకు చేరగా.. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 9 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. పోలవరం ప్రాజెక్టు పరిధిలోని వీరవరపు లంక కాఫర్ డ్యామ్ వద్ద వరద ఉద్ధృతి పెరిగి చుట్టుపక్కల గ్రామాల్లోకి నీరు ప్రవహిస్తోంది. కడెమ వాగు వరద తరువాయి 2లో..

# క్రీడలకే ప్రాధాన్యత

- జనవరి నాటికి కోడి రామమూర్తి స్టేడియం పూర్తి
- రణస్థలం క్రీడా వికాసకేంద్రానికి వైఎస్ఆర్ పేరు!
- పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



శ్రీకాకుళం: శ్రీకాకుళం పట్టణంలోగల కోడి రామమూర్తి స్టేడియంను 2020 జనవరి 1వ తేదీ నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర పర్యాటక, యువజన, క్రీడల శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న మిని స్టేడియంలు పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. రణస్థలం మండలం కొండములగాంలో రూ.2 కోట్లతో నిర్మించిన క్రీడా తరువాయి 4లో..




## పోలవరం రీటెండర్‌పై నేడు నోటిఫికేషన్
### మంత్రి అనిల్ యాదవ్



అమరావతి: పోలవరం రీటెండర్‌కు సంబంధించిన నోటిఫికేషన్‌ను శని వారం విడుదల చేయనున్నట్లు ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ప్రాజెక్టు పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ నవంబర్ 1 నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) వ్యక్తం చేసిన అభ్యంతరాలకు తరువాయి 2లో..



# ద్వారకానగర్ వాసుల సమస్యలు పరిష్కరిస్తా

## అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో చోడవరం ఎమ్మెల్యే - కరణం ధర్మశ్రీ

చోడవరం : చోడవరం పట్టణశివారు ద్వారాకానగర్‌లో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి తీరుతానని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. ద్వారాకానగర్‌లో ఒక కోటి 31 లక్షల రూపాయల నాబార్డు నిధులతో నిర్మాణం చేపట్టిన కుళాయిలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వారాకానగర్‌లో నివాసముంటూ అర్హులైన వారు కేవలం 25 వేలు చెల్లిస్తే వారికి 5లక్షల 50 వేలు విలువైన జి ప్లస్ 2 ఇళ్ల నిర్మాణం చేపడతామని, అలాగే రోడ్లు, తాగునీరు, విద్యుత్ ఇలా అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

5 వేల రూపాయల చెల్లించి పంచాయతీ కుళాయిలు క్రమబద్ధీకరించుకోవాలని చోడవరం వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రవికుమార్, ఆర్.డబ్ల్యూ ఎస్‌డి.ఈ కృష్ణ, ఈవోపిఆర్.డి, చోడవరం పంచాయతీ ఈవో లోవరాజు,వై.సి.పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మండలపార్టీ అధ్యక్షులు పల్లా నరసింగ రావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు అల్లాడ భవాని, బి.శ్యామల, బొడ్డేడ సూర్యనారాయణ, చందు రాంబాబు, జ్యోతుల రమేష్, ఓరుగంటి నెహ్రూ, మూడెడ్ల శంకర్‌రావు, జొన్నాడ శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సూరిశెట్టి నాగదుర్గ గోవింద, శరగడం నాగేశ్వరరావు, పడవల చక్రవర్తి, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.



చోడవరం ద్వారకానగర్‌లో తాగునీటి పథకంశిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

# వాజ్‌పేయికి ఘననివాళి



అనకాపల్లి : అనకాపల్లి బిజేపీ నాయకుల ఆద్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ వైద్యాలయంలో, ప్రసూతి గోషాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పొన్నగంటి అప్పారావు, డాక్టర్ విక్రమ్, కర్రి రామకృష్ణ, కొణతాల అప్పలరాజు, ఉడా రమేష్, కె. అప్పారావు, సత్యనారాయణ, బుద్ధ నరేష్, ఆడారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో పలువురు చేరిక

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అధీప్‌రాజ్



పరవాడ : పరవాడ మండలము రావాడ పంచాయితీ పరిదిలో గలహేమచంద్ర, మోటూరు అప్పలరాజు తనఅనుచరులుతో శుక్రవారమువైసిపి తీర్ధము పుచ్చుకున్నారు.వీరికి పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డిఅదీప్ రాజు కండువాకప్పి పార్టిలోకి అహ్వానించారు. హేమచంద్ర, అప్పలరాజు మాట్లడుతూ జగన్ అన్నపెట్టిన నవరాత్నలు పథకాలునచ్చి వైసిపితీర్ధము పుచ్చుకున్నామనీ అన్నారు. అనంతరము ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లడుతూ పార్టిఅభ్యున్నతకోసము కష్టించి పనిచేసిన వారికి మంచిగుర్తింపు ఉంటుంది అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్టసిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు,మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, గొర్లిగోపి, బొద్దపుచిన్నారావు, బండారు రామారావు, కోన రామారావు, పైల టివి అప్పారావు, బొండా కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (వాల్తేర్) నూతన శాఖ ప్రారంభం



కంచరపాలెం : ఆర్‌ఆండీబీ కూడలి మేరియట్ హోటల్ లో దంత సంరక్షణపై అవగాహనా కార్యక్రమము జరిగింది. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (వాల్టేర్) నూతన కమిటీ ఈ సందర్భంగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సందేశ్ మయెకర్ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. విశాఖ పరిసర ప్రాంతాల్లో దంత వైద్యులు స్థానికంగా ఓ శాఖగా ఏర్పడడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ వేదిక ద్వారా ఆయా దంత వైద్యుల సమస్యలు వాటి నివృత్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు అనంతరము నూతన శాఖకు సంబంధించి కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ఐడియా రాష్ట్ర అధ్యక్షుడు రవి శ్రీనివాస్ కార్యదర్శి అజయ్ బెనర్జీ వాల్టైర్ బ్రాంచ్ అధ్యక్షుడు నాగేంద్ర ప్రసాద్ కార్యదర్శి డివిఆర్ రాజు మరియు పలువురు దంత వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# అంతకాపల్లిలో వైసీపీ పార్టీలో 100 మంది చేరిక



సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి గ్రామ పంచాయితీలో సుమారు 100 మంది చేరారు. శుక్రవారం పెందుర్తి ఎమ్మెల్యేఅన్నంరెడ్డి అధీప్‌రాజ్ సమక్షంలో 100 మంది వైసిపి నవరత్న పథకాలు నచ్చి చేరారు.

వీరిని సాదరంగా ఆహ్వానించి వైసిపి కండువా కప్పారు. వీరిని ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గొర్లె ఎర్రినాయుడు, బొకం నర్శింగరావు, పూడి రాఘవేంద్రరావు, పూడికృష్ణ, ఉరుం ఈశ్వరరావు, గొర్లె శ్రీనువాసరావు, గొర్లె అప్పలనాయుడు ఉన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విధానాలు, పథకాలు నచ్చి చేరామన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుంపాల అప్పారావు, సబ్బవరపు ముత్యాల నాయుడు, సబ్బవరపు నారాయణ మూర్తి, చొక్కాకుల గోవింద, లాలం ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లను తెరవకపోతే పోరాటానికి సిద్ధం

అనకాపల్లి : ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న రాజన్న రాజ్యం అంటే నిరుపేదలకు కడుపునింపుతున్న అన్నా క్యాంటిన్లను మూసి వేయడమేనా అని ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం మూసివేసిన అన్నా క్యాంటిన్లను వెంటనే తెరిపించాలని లేకుంటే తెలుగు దేశంపార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమం నిర్వహిస్తామని డిమాండ్ చేస్తూ పట్టణంలో ఎన్టీఆర్ ఆసుపత్రివద్ద తెలుగుదేశంపార్టీ ఆద్వర్యంలో దేశం నాయకులు శుక్రవారం వంటా వార్పుతోపాటు దర్నా పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈసందర్భంగా బుద్ద నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ అన్ని దానాలా కన్నా అన్నధానం ఎంతో గొప్పదని, భావించి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన అన్నా క్యాంటిన్లను జగన్మోహన్‌రెడ్డి కక్ష సాదింపులో భాగంగా అన్నా క్యాంటిన్లు మూయించడం అన్యాయమన్నారు. వైఎస్‌ఆర్ పార్టీ పాలనలోకి వచ్చి ఆరు నెలలు గడవకమునుపే గత ప్రభుత్వ హాయంలో ప్రవేశ పెట్టిన పథకాలు రద్దు చేయడమే పనిగా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని, దుర్మార్గపు చర్యకు నిదర్సనమని వారు అన్నారు. స్వచ్చ మైన అవినీతి పాలన అంటే ఇదేనా అని, ప్రశ్నించారు.ఎంతో మంది వివిధ పనులపై పట్టణానికి వస్తుం టారని వారు అన్నా క్యాంటినులో భోజనాలు చేస్తున్నారని ఇప్పుడు వారంత తీవ్ర ఇబ్బందులకు గురువు తున్నారని అన్నారు. రైతులకు విత్త నాలులేక విద్యుత్ సౌకర్యంలేక, వరదలు వచ్చి, గోదావరి కృష్ణా నదులు పొంగి పొరలుతుంటే, బాధితులని పట్టించుకోకుండా గాలికి వదిలేసారన్నారు. గత ప్రభుత్వ హాయంలో కరెంట్ కోత, విత్తనాల కొరత ఎప్పుడూ లేదని, వారు అన్నారు. ప్రజలకు ఏకోసాన అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, రాష్ట్ర వ్యాప్తంగా దేశం నాయకులు సత్తా ఏమిటో జగన్మోహన్‌రెడ్డి చూస్తారని, వారు అన్నారు. వైఎస్‌ఆర్ పార్టీ లాంటి దుర్మార్గపు, దుష్టపాలన ఏ రాష్ట్రంలో కూడా ఉండదన్నారు. వైద్యం కోసం రోగులతో కుటుంబ సభ్యులు వస్తారని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారంత పేదవారే నని, వారి కోసం ఐదు రూపాయలకే భోజన సదుపాయం కల్పించారని, పేదల కడుపుకొడుతున్న వైఎస్‌ఆర్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వారు అన్నారు. గతంలో చంద్రబాబు పాలన పేదల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, అటువంటి సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి కక్ష పూరి తంగా వాటిని తొలగించడం సమంజసం కాదన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీ, ఆర్‌సిఎస్ చైర్మన్ మలసాల రమణారావు, పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, తదితరులు ప్రసంగించారు. వైఎస్‌ఆర్‌పార్టీనీ ప్రజలు ఎన్నుకున్నందుకు బాదపడుతున్నారని, చెప్పారు. ఇప్పుడిప్పుడే వారు తెలుసుకోగలుగుతున్నారని, ఇటువంటి దుర్మార్గపు అప్రజ స్వామికమైన చర్యలు తీసుకుంటే, తెలుగుదేశంపార్టీ నాయకులు చూస్తు ఊరుకోరని, తగిన గుణపాటం చేస్తామని, వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు మళ్ల సురేంద్ర, గుత్తా ప్రభాకర చౌదరి, బొడ్డేడ జోగినాయుడు, ధనాల విష్ణుచౌదరి, కర్రి గోపీ, వేగి వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, పొలిమేర నాయుడు, బొడ్డేడ దేవకి, పిట్ల రాజు, కొణతాల రత్నకుమారి, కొణతాల నూకు నాయుడు, పచ్చికూర రాము, మళ్ల శ్రీరాములు, సిరసపల్లి సన్యాశిరావు, కడిమిశెట్టి నర్సింగరావు, తదితరులు సుమారు 200 మంది ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతం ఎన్టీఆర్ ఆసుపత్రి నుండి ర్యాలీగా నాలుగు రోడ్ల జంక్షన్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నెహ్రుచౌక్ జంక్షన్ గుండా రామచంద్ర థియేటర్ మీదుగా రైల్వేస్టేషన్ వద్దగల అన్నా క్యాంటిన్ వద్ద కూడా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.





మొదటి పేజీ తరువాయి

## అటల్‌జీ ఆలోచనలు సజీవమే

వాజ్‌పేయి సేవలను గుర్తు చేసుకున్నారు. భారత మాజీ ప్రధాని, దివంగత నాయకుడు అటల్ బిహారి వాజ్‌పేయికి తొలి వర్ధంతి సందర్భంగా శుక్రవారం (ఆగస్టు 16)న ఢిల్లీలో ప్రముఖులు నివాళి అర్పించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేపీ నడ్డా తదితర నేతలు వాజ్‌పేయి స్మారక కేంద్రం అటల్ సదైవ్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. బీజేపీ నాయకులతోపాటు వాజ్‌పేయి దత్తపుత్రిక నమితా భట్టాచార్య, మనవరాలు నిహారిక కూడా వాజ్‌పేయికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. వాజ్‌పేయి సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆలోచనలు, మాటలు ఎప్పటికీ సజీవంగా నిలిచి ఉంటాయి. దేశ అభివృద్ధికి అటల్‌జీ చేసిన సేవలను మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాలి అని మోదీ ట్వీట్ చేశారు. జైసల్మీర్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ కోవింద్ కూడా వాజ్‌పేయికి నివాళి అర్పించారు.

## సైమా 2019.. టాలీవుడ్ విజేతలు వీరే!

ఉత్తమ గాయకుడు : అనురాగ్ కులకర్ణి ( పిల్ల రా - ఆర్‌ఎక్స్ 100)
ఉత్తమ గాయని : ఎంఎం మానసీ (రంగమ్మా మంగమ్మ - రంగస్థలం)
ఉత్తమ తొలిచిత్ర నటుడు : కల్యాణ్ దేవ్ (విజేత)
ఉత్తమ తొలిచిత్ర నటి : పాయల్ రాజ్‌పుత్ (ఆర్‌ఎక్స్ 100)
ఉత్తమ తొలిచిత్ర దర్శకుడు : అజయ్ భూపతి (ఆర్‌ఎక్స్ 100)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ : రత్నవేలు (రంగస్థలం)
ఉత్తమ కళా దర్శకుడు : రామకృష్ణ (రంగస్థలం)
సామాజిక మాధ్యమాల్లో పాపులర్ స్టార్ : విజయ్ దేవరకొండ

## మరోసారి ఉగ్ర గోదారి

నీరు తొయ్యేరు రహదారులపైకి రావడంతో దేవీపట్నం వాసులు ఆందోళన చెందుతున్నారు. ఎగువ నుంచి నీటి ప్రవాహం స్థిరంగా ఉన్నందున, సాధ్యమైనంత వరద నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. పంట కాల్వలకు 13,200 క్యూసెక్కులు సరఫరా చేస్తుండగా.. 5.23లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తూర్పుగోదావరి జిల్లా దండంగి వద్ద సీతపల్లి వాగులోకి వరదనీరు వచ్చి చేరింది. వరద నీటి ప్రవాహంతో పలుగ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గండిపోచమ్మ ఆలయం వద్ద వరద ఉద్ధృతి అధికంగా ఉంది. పశ్చిమగోదావరి జిల్లా పోలవరం, వేలేరుపాడు మండలాల్లో పలుగ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. పోలవరం మండలం పాత్తూరు వంతెనపై వరద ప్రవాహంతో 19 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పలుగ్రామాల్లో పంటలు నీటమునిగాయి.

## గంగానదికి ప్రక్షాళన చేపట్టండి

ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల జిల్లా మెజిస్ట్రేట్ విజయ్ విశ్వాస్ పంత్ కాన్పూర్ ఐఐటీని సందర్శించి ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించి గంగానది కాలుష్యం నుంచి విముక్తి కల్పించే విషయమై చర్చించనున్నారు. ప్రయాగ్ రాజ్ నుంచి హల్దియా వరకు సుమారు 1600కి.మీల పొడవైన జలమార్గం గురించి కూడా ఈ సందర్భంగా చర్చకు రానుంది. గంగానది ప్రక్షాళనలో భాగంగా నరేంద్రమోదీ ప్రభుత్వం నమామి గంగ ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విషయం తెలిసిందే.

## పోలవరం రీటెండర్‌పై నేడు నోటిఫికేషన్

ప్రభుత్వం ఇప్పటికే సమాధానమిచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. అంచనాలు, ప్రాజెక్టు నిర్మాణ గడువుపైనే పీపీఏ ఆందోళన వ్యక్తం చేసిందని.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమాధానం ఇచ్చామని అనిల్ యాదవ్ వివరించారు. రీటెండర్‌లో నవయుగ సంస్థ కూడా పాల్గొనవచ్చని.. దీనికి ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. రీటెండర్‌తో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం తగ్గుతుందని తాము భావిస్తున్నామని చెప్పారు. ఇంకా రూ.35 వేల కోట్ల రూపాయల మేర ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమని.. దీనిలో రూ.30 వేల కోట్లు పునరావాస పరిహార ప్యాకేజీకే అవసరమవుతాయని అనిల్ వివరించారు. 2021 జూన్ నాటికి ప్రాజెక్టు మొత్తం పూర్తి అవుతుందని అధికారులు చెప్పారని.. ఆ విషయాన్నే ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి స్పష్టం చేశారు.

# పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

## గ్రామ యువత ఆర్థిక సహాయం



అచ్యుతాపురం : మండలంలో ఆవరాజం గ్రామంలో ఎంపి యూపీ పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఎం రామలక్ష్మి జామెంట్రీ బాక్సులు , స్కెచ్ పెన్ లు, క్రెయోన్స్, కాపీ పుస్తకాలు అందజేశారు. అలాగే పాఠశాల అభివృద్ధి కోసం ఆ గ్రామ యువత రూ .5000, పెద్దలు రూ.2500 అందజేశారు.

పూర్వ ప్రధానో పాధ్యాయుడు హెచ్ వి రమణారావు కాపీపుస్తకాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ శ్రీనివాసరాజు, ఉపాధ్యాయినీలు పి విజయదుర్గ, నీరజ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా లచ్చన్న 111వ జయంతి వేడుకలు



విశాఖపట్నం, : బీసీల బాంధవులు సర్దార్ గౌతు లచ్చన్న అని వీఆర్డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గౌతు లచ్చన్న 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు జంక్షన్‌లో ఉన్న లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉత్తరాంధ్రలో గౌతు లచ్చన్న పుట్టడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. ఆయన బీసీల నేతగా చిరస్థాయిలో పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌతు లచ్చన్న కుమారుడు, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ అసిస్టెంట్ జిల్లా జడ్జి అనింగి వర్రపసాద్ సంఘ అధ్యక్షులు తోట వాసుదేవరావు, లచ్చన్న విగ్రహానికి పూలమాలు వేసి వివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్రపసాద్ మాట్లాడుతూ పార్టీలకు పదవులకు అతీతంగా పేద, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన గౌతు లచ్చన్న దేశంలోనే మహోన్నత నేత అని కొనియాడారు. ఆయన జీవశైలీ నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. అనంతరం తోట వాసుదేవరావు మాట్లాడుతూ ఇక్కడ లచ్చన్న విగ్రహం స్థాపించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాది వజ్జపతి శ్రీనివాసరావు, కె.రాజకుమారి, జి.గోపాలకృష్ణ జె. చిట్టిబాబు, కె. హేమచంద్ర, తోట శేఖర్, లావేటి సూర్యనారాయణ, దంపాక భాస్కరరావు, మన్మధరావు, వి.లక్షణదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## టింపనీ యాజమాన్యంతో చర్చించి సమస్య పరిష్కరిస్తా

### పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్



విశాఖపట్నం: పాఠశాల యాజమాన్యం ఈ విద్యా సంవత్సరం నుంచి స్కూలు ఫీజులు భారీగా పెంచిందని, అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతూ తన వద్దకు వచ్చి ఫిర్యాదు చేసుకున్నారని పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. శుక్రవారం తనను కలిసేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్సీ మాధవ్‌తో మాట్లాడుతూ టింపనీ స్కూలు యాజమాన్యం ఫీజులను భారీగా పెంచిందని, చైర్మన్ పాఠశాల నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సరైన కారణం లేకుండానే బోధన మరియు బోధనేత సిబ్బందిని తొలగించి యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శిస్తోందని ఎమ్మెల్సీ మాధవ్ ముందు వాపోయారు. ఈ సమస్యలపై పాఠశాల చైర్మన్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించి స్నేహపూర్వక వాతావరణం సృష్టించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ మాధవ్ వారికి హామీ ఇచ్చారు.

## ఎస్డీఐలో ప్రారంభమైన స్వచ్ఛతా పక్షోత్సవాలు




ఆరిలోవః హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే ఆగష్టు 16 నుండి 31 వరకు నిర్వహింపబడుతున్న స్వచ్ఛతా పక్షోత్సవాలు శుక్రవారం నాడు స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ విశాఖపట్నం వారి ప్రధాన మరియు అనుబంధ కేంద్రాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా 1200 మంది విద్యార్థులచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులందరికి విత్తన కరపత్రాలు, విత్తన కలాలు అందజేసి, వాటి వినియోగం తర్వాత మట్టిలో విసిరేసినా వాటిలోవున్న విత్తనాల వలన మొక్కలు మొలిచి పర్యవరణ హితంగా మారుతాయని తెలియజేశారు. వచ్చే 15 రోజులలో అవగాహన కార్యక్రమాలతో పాటు దీర్ఘకాలంలో ఉపయోగపడేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సీనియర్ మేనేజరు మహేష్ తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు డాక్టర్ నరసింహ దాసు, పల్లి శ్రీనివాస్, కిరణ్ కుమార్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ, జీవావరణ హితానికి మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి



విశాఖ సిటీః పర్యావరణ, జీవావరణ హిత వినాయక చవితి కార్యక్రమాలు నిర్వహించాలనే ఆలోచనతో పర్యావరణ మార్గదర్శి వైశాఖి వ్యవస్థాపకులు డాక్టర్ సూరపనేని విజయకుమార్, గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపకులు జె.వి.రత్నంల సంయుక్త ఆధ్వర్యంలో ఎ.ఎస్. రాజా మహిళా జూనియర్ కళాశాలలో వినాయక ప్రతిమలు తయారు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యమ్రంలో కళాశాల ప్రిన్సిపల్ జి. నారాయణరావు మాట్లాడుతూ వినాయక ప్రతిమలు మట్టితోనే రూపొందించడం ఆరోగ్యకరం అనే అంశాన్ని దృష్టిలోనికి తీసుకుని ప్రతి ఒక్కరూ ఈ విధానాన్ని అమలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. వినాయక వ్రతానికి వినియోగించే 21 రకాల పత్రులకు సంబంధించిన మొక్కలూ, చెట్ల విత్తనాలను సేకరించి వాటిని అనువైన సమయంలో నాటి విరివిగా పత్రి లభించే విధంగా కృషి చేయాలన్నారు.

గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపకులు జె.వి.రత్నం మాట్లాడుతూ విగ్రహాలను పూజ అనంతరం జలవనరకు హాని కలిగించకుండా నీటిలోనే నిమజ్జనం చేయాలని సూచించారు. అనవసరంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్, వ్యర్థ పదార్థాలు, హాని కలిగించే రంగులు విగ్రహాల తయారీలో వాడరాదన్నారు.

పర్యావరణ మార్గదర్శి వైశాఖి సెక్రటరీ జె. రాజేశ్వరి మాట్లాడుతూ మట్టి ప్రతిమలను ప్రభుత్వం ముందుగా గుర్తించిన ప్రాంతంలోనే నిక్షిప్తం చేయాలని పేర్కొనడం జరిగింది. ఈ అంశాలను ప్రతి ఒక్కరూ గమనించాలి. లేకుంటే మనకు, ప్రకృతి వనరులకు పెనుముప్పు ఏర్పడుతుంది.

ఎ.ఎస్. రాజా కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ పూజలలో పోటీ తత్వాన్ని పక్కన పెట్టి మనం పీల్చేగాలీ, తాగే నీరూ, మనం జీవించే భూమీ, సముద్రమూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. మట్టి ప్రతిమలను, మట్టిలో సునాయాసంగా కలిసిపోయి జీవవైవిధ్యానికీ, మనకూ హాని కలిగించని ప్రతిమలను మాత్రమే వినియోగించాలని కోరుతు పిఎమ్‌వి, జిసిటిలు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ ఊర్మిళ, తెలుగు లెక్చరర్ టి. వర్షిణి, పి.ఎమ్.వి. వాలంటీర్ జి. దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ అధికారులకు అభినందన



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయూ జాతీయసేవా పథకం అధికారులు జిల్లా అవార్డులు సాధించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిల్లా ఇంచార్జి మంత్రి మోపిదేవి వెంకట రమణ చేతుల మీదుగా ఏయూ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మిలు ప్రశంసా పత్రాలను సాధించారు. వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో శుక్రవారం అభినందించారు. వర్సిటీ జాతీయ సేవా పథకం అందిస్తున్న సేవలను జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం గుర్తించడం ఎంతో మంచి పరిణామమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

అవార్డులు మనపై బాధ్యతలను పెంచుతాయని, మరింత్స ఉత్సాహంగా ఎన్ఎస్ఎస్ సేవలను విస్తృతం చేయాలని సూచించారు. విద్యార్థులను జాతీయ సేవా పథకంగా భాగస్వాములను చేస్తూ గ్రామాలలో, పట్టణాలలో మార్పులకు నాంది పలకాలని సూచించారు.

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో జాతీయ సేవా పథకం వారధిగా నిలవాలన్నారు.

## అనుబంధ కళాశాల విద్యార్థులకు అవకాశాలు

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయూ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో యలమంచిలి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. గతంలో వర్సిటీ సమీకృత ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధిని కల్పించడం విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగించిందిదన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు ఉపాధిని కల్పించాలన్నారు.

వర్సిటీ విద్యార్థులకు త్వరలో నియామకాలు జరపడానికి తాము సిద్దంగా ఉన్నట్లు యలమంచిలి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె.సాంబమూర్తి తెలిపారు. వర్సిటీ విద్యార్థులు అత్యంత ప్రతిభతో రాణించడం జరుగుతోందన్నారు. గతంలో తమ సంస్థలో చేరిన విద్యార్థులు అత్యుత్తమ ప్రమాణాలతో సేవలు అందించడం జరుగుతోందని ప్రశంసించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్(అడ్మినిస్ట్రేషన్) కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులకు వీసీ ప్రసాద రెడ్డి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.

## మహిళా అధ్యయన కేంద్రం ఇంఛార్జి డైరెక్టర్‌గా డాక్టర్ పి.ఉష



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయూ మహిళా అధ్యయన కేంద్రం ఇంఛార్జి డైరెక్టర్‌గా డాక్టర్ పి.ఉష నియమితులయ్యారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఉత్తర్వులను అందజేసి అభినందించారు. అనంతరం డాక్టర్ ఉష పదవీ బాధ్యతలను చేపట్టారు.

## వర్సిటీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

- ఏయూ నుంచి బిటెక్‌హానర్స్ కోర్సు
- జెనిటిక్ ఇంజనీరింగ్ కోర్సు నిర్వహణకు సిద్దం

ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి బిటెక్ హానర్స్ కోర్సును నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. ఏఐసిటిఇ సూచించిన విధంగా ఈ కోర్సు నిర్వహణ జరుగుతుందన్నారు. విద్యార్థులు బిటెక్ హానర్స్ డిగ్రీని పొందడానికి అదనంగా 20 క్రెడిట్స్ పాయింట్స్‌ను పొందవలసి ఉంటుందన్నారు. వీటిని పరిశ్రమల్లో అనుభవం, ఇతర శాస్త్ర సంబంధ కోర్సులను అభ్యశించడం, ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టడం వంటి వాటి ద్వారా పొందవచ్చునన్నారు.

ఏయూ నుంచి జెనిటిక్ ఇంజనీరింగ్ కోర్సును ప్రారంభిస్తామన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సును అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ కోర్సుకు సంబంధించిన సిలబస్ రూపకల్పన జరుగుతోందన్నారు. వర్తమాన రంగానికి అవసరమైన నూతన కోర్సులను తీర్చిదిద్ది అందించే దిశగా ఏయూ పనిచేస్తుందన్నారు.

## సింహగిరిపై శోభాయమానంగా వరలక్ష్మీ వ్రతాలు



సింహాచలం : ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్యదైవం, శ్రీవరాహలక్ష్మీనరసింహ స్వామివారి చెంతన మూడవ శుక్రవారం ఉదయం వరలక్ష్మీ వత్రాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం రాజగోపురం ఎదురుగా ఉన్న నృసింహ మండపంలో పాంచరాత్ర ఆగమం ప్రకారం అర్చకులు వరలక్ష్మీ వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వేకువ జామునే అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. అనంతరం సింహవల్లి తాయారు అమ్మవారి ఉత్సవ మూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేశారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చాన, అష్టోతర శత నామావళిని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. భక్తులు అనుకున్న దానికన్నా ఎక్కువగా రావడంతో కొందరు భక్తులకు దేవస్థానం అందించే ఉచిత పూజా సామాగ్రి అందక అవస్థలు పడ్డారు. దీంతో కొందరు భక్తులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. పూజల కోసం విస్తృతంగా ప్రచారం వ్రతాల కోసం వచ్చిన మహిళలకు సామాగ్రి అందించకపోవడంతో కొందరు భక్తులు దేవస్థానం అధికారులను నిలదీశారు దీంతో వారిని వచ్చే వారం జరిగే పూజలు పాల్గొనాలని కోరి స్వామి దర్శనాన్ని కల్పించి పంపించేశారు.

## ఉద్యోగుల గ్రీవెన్స్‌కి 71 అర్జీలు

విశాఖపట్నం : ప్రతి నెల మూడవ శుక్రవారం కలెక్టరేట్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉద్యోగుల గ్రీవెన్స్ కు 71 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం ఆలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కె ఆర్ సి సి, స్టీల్ ప్లాంట్ ఉప కలెక్టర్లు విన్నపాలను ఫిర్యాదులను స్వీకరించారు. పంచాయతీరాజ్ శాఖలో 2010 నుంచి అవుట్సోర్సింగ్ ద్వారా నియామకం ఆయన ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

610 జీవో పరిధిలో ఉండి రీ పార్టీ ఎట్ కాబడి కోర్టు ఉత్తర్వులతో అదే జిల్లాలో కొన సాగుతున్న టీచర్లకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ దరఖాస్తులు సమర్పించారు.

## శాకాంబరి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అవంతి



మధురవాడ : మహా విశాఖ చంద్రంపాలెం జాతరగట్టు పై ఉన్న శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా, అమ్మవారి ని శాకాంబరీ దేవి గా ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ అలంకరణ చేసి భక్తుల కు దర్శనం కల్పించారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు అమ్మవారిని దర్శించుకుని జగన్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి గారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు, అమ్మవారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకములు, సహస్ర ధార జల అభిషేకములు నిర్వహించి భక్తులు తెచ్చిన వివిధ రకాల నైవేద్యాలు సమర్పించారు ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని అమ్మవారి దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ముత్తంశెట్టి మహేష్, ఇ.యన్.యస్ చంద్రరావు, ఆలయ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు, గౌరవ అధ్యక్షులు పోతిన వరం, ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, పోతిన శ్రీనువాసరావు, పిల్లా కృష్ణమూర్తిపాత్రుడు, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు యస్. రాంబాబు, పివిజి అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి జగుపిల్లి అప్పారావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని దర్శించుకున్న మాజీ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా



సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న సింహాద్రి నాధున్ని శుక్రవారం నాడు విశ్రాంత ప్రత్యేక కార్యాదర్శి మోహన్ కందా ఐఏఎస్ దంపతులు తదితరులు దర్శించుకున్నారు. వీరికి అలయ సహయ కార్యనిర్వాహణాధికారి పులి రాంబాబు, పర్యవేక్షకులు, కనకరాజు పూల మాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు.

అలయ సహయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదలు అందజేశారు.

## మొక్కలు నాటిన మెగాస్టార్ అభిమానులు

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### రాష్ట్ర చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను



శ్రీకాకుళంః ప్రముఖ సినినటుడు చిరంజీవి జన్మదినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో బాగాంగా తొలిరోజైన శుక్రవారం మెగాస్టార్ అభిమానులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లాలో మెగా స్టార్ ఫ్యామిలీ అభిమానులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీనుతో పాటు ఇతర మెగా ఫ్యామిలీ అభిమానులు కలిసి శ్రీకాకుళం నగరంలోని ఎన్.టి.ఆర్. మున్సిపల్ మైదానం రోడ్డులో మొక్కలు నాటారు. హరిత ఉద్యమంలో భాగంగా వారంతా కలిసి ఆ రోడ్డులో ప్రత్యేకంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ అఖిల భారత చిరంజీవి యూవత పిలుపు మేరకు ప్రతి ఏడాది మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ ,రామ్ చరణ్ యువత అధ్యక్షుడు తైక్వాండో గౌతం, నానిచరనిజం, హరీష్, రాజేష్ . అల్లు అర్జున్ ఫ్యాన్స్ అద్యక్షుడు పుక్కల నవీన్, తలాడ శేఖర్, అల్లు ఉదయ్, భాను బన్నీ, అనిల్,సిద్దు, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, కిరణ్, మౌళి, మరియూ అభిమానులు, నాని రాయల్, వడ్డీ శ్రీను, సీర రాజు, పెయ్యల చంటి, పండు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక డిపోలను సద్వినియోగం చేసుకోవాలి

### - పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక డిపోలను అందరూ సద్వినియోగ పరచుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన ముడసర్లోవలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఇసుక డిపోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లిడుతూ గ్రహనిర్మాణాలకు ప్రజలందరికీ సరసమైన ధరకు ఇసుక అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కొత్త ఇసుక పాలసీ ప్రవేశపెట్టిందన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, వ్యాపారలకు తావివ్వకుండా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విధివిధానాలను రూపషొందించడం జరిగిందని వెల్లడించారు. శ్రీకాకుళంలోని నదులలో లభిస్తున్న ఇసుకను ఇక్కడకు తీసుకువచ్చి ఇక్కడి ప్రజల అవసరాల మేరకు విక్రయిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ మాట్లాడుతూ నిర్మాణాలకు ఇసుక కావలసినవారు వారి ఇంటి ప్లాన్ ను అందజేసినట్లయితే దానికి అవసరమైన ఇసుకను అధికార్లు మంజూరు చేస్తారన్నారు. వినియోగదారుల అవసరం, ఇసుక లభ్యతను దృష్టిలో నుంచుకుని ఇసుకను కేటాయించి విక్రయిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భూగర్భ గనుల శాఖ ఉప సంచాలకులు వై.ఎన్.ఆర్.వి. ప్రసాదరావు, సహాయ సంచాలకులు జి.వి.వియస్. చౌదరి, ఆర్.తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## ఒకే దేశం.. ఒకే విధానం..

జనాభా నియంత్రణ అభిలషణీయమైనదే అయినప్పటికీ ప్రభుత్వం ఏ విధానాన్ని అనుసరిస్తుందనే అనుమానాలు నెలకొనడం సహజం. ప్రత్యేకించి అల్పసంఖ్యాకవర్గాలను దృష్టిలో పెట్టుకునే ఈ ఆలోచన చేస్తున్నారా, బలహీన వర్గాలపై ఈ ప్రభావం ఎట్లా ఉంటుందనే చర్చ సాగవచ్చు. అయితే దీనిపై చర్చ జరగాలని ప్రధాని ప్రతిపాదించారు. ఒకే దేశం ఒకే విధానం అనే మోదీ నినాదం కూడా సమాఖ్య తత్త్వాన్ని కోరుకునే భిన్న ప్రాంతాల వారికి అనుమానాలు కలిగేవిగా ఉన్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట మీదినుంచి చేసిన ప్రసంగం ద్వారా ప్రధాని మోదీ తన అభిప్రాయాలను, కార్యాచరణను స్పష్టంగా వెల్లడించారు. తన కార్యాచరణ వేగంగా సాగుతుందని, లోతైన సంస్కరణలు చోటుచేసుకుంటాయని ఆయన స్పష్టంచేశారు. వెనుకాముం దు చూడకుండా తాను అనుకున్న దారిలో దూసుకుపోయే విధానం మనం ఇకముందు చూడబోతున్నాం. 21వ శతాబ్దపు భారత్ గురించి ఆలోచించవలసిన సమయమిదని ఆయన గుర్తు చేశారు. ప్రజల ఆలోచనాసరళి మారిందని, తదనుగుణంగా ప్రభుత్వం కొత్తగా ఆలోచించాలనేది మోదీ అభిప్రాయం. గతంలో ఒక రైల్వే స్టేషన్‌కు పథకం వేస్తే సంతోషించే వారు, కానీ ఇప్పుడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తమ ప్రాంతానికి ఎప్పుడొస్తుందని అడుగుతారు. బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్ మాత్రమే కాదు, విమానాశ్రయం కోసం అడుగుతున్నారు. ఒకప్పుడు మొబైల్ ఫోన్ కావాలనుకునేవారు, ఇప్పుడు మెరుగైన డేటా స్పీడ్ కోరుకుంటున్నారు. కాలం మారింది, దానిని మనం ఆమోదించాలె అని ప్రధాని వివరించారు. దశలవారీగా ఎదుగుదల సరిపోదని, దేశం దూకుడు ప్రదర్శించాలనేది ప్రధాని ఆలోచన. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్తమ విధానాలను స్వీకరించి, వేగంగా అడుగులు వేయాలంటున్నారు. మోదీ చేపట్టబోమే మార్పులు ఆర్థిక, పారిశ్రామిక విధానాలతో పాటు సామాజికరంగంలో కూడా కనిపించవచ్చు. ఏ మాత్రం సంకోచం లేకుండా వేగవంతమైన నిర్ణయాలు, విప్లవాత్మకమైన మార్పులు ఉంటాయనేది ప్రధాని ప్రసంగం ద్వారా అర్థమవుతున్నది. దేశ పారిశ్రామికాభివృద్ధి ప్రధాని మోదీ అజెండాలో అత్యంత ప్రాధాన్యం పొందుతున్నది. దేశా న్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయాలనే దృఢ సంకల్పం మోదీ మాటల్లో కనిపిస్తున్నది. భారీ ఎత్తున ప్రైవేటీకరణ, విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం అనేది మోదీ విధానంగా ఇప్పటికే స్పష్టమైంది. వంద లక్షల కోట్లతో భారీ ఎత్తున మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టబోతున్నట్టు మోదీ తమ ప్రసంగంలో తెలిపారు. స్థాని క ఉత్పత్తులను ప్రోత్సహించి ఎగుమతులను పెంచాలని కూడా అన్నారు. దీనివల్ల గ్రామీణ ఆర్థికవ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. వ్యాపార కౌశలాన్ని, సంస్కృతిని ప్రోత్సహించాలనే దృక్పథాన్ని కూడా వ్యక్తంచేశారు. సులభ వ్యాపారంలో భారత్‌ను యాభై స్థానాలలోపు నిలబెట్టాలని ప్రధాని భావిస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం-190 దేశాల జాబితాలో భార త్ 142వ స్థానం నుంచి 77వ స్థానానికి ఎగబాకింది. ఈ 2019 జాబితాలో న్యూజీలాండ్ ప్రథ మ స్థానంలో ఉంటే అమెరికా 8వ, చైనా 46వ స్థానాలలో ఉన్నాయి. విదేశాంగ విధానంలో అఫ్ఘానిస్థాన్‌కు ప్రాధాన్యం ఇవ్వబోతున్నట్టు ప్రధాని వెల్లడించారు. కొంతకాలంగా సాగుతున్న అఫ్ఘానిస్థాన్ చర్చలలో భారత్ వెనుకబడిందనే విమర్శలున్నాయి. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ పదవిని సృష్టించనున్నట్టు ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిపాదన కార్గిల్ యుద్ధం తర్వాత ముందుకువచ్చింది. సైన్య నిర్వహణలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. భారీగా సైన్యాన్ని నిర్వహించడానికి బదులు వేగమైన కదలికలు ఉండే దళాల నిర్మాణం కొత్త పోకడ. అత్యాధునిక సాంకేతికాభివృద్ధిని మిళితం చేసుకోవడం, మిశ్రమ దళాల ఏర్పాటు కూడా ప్రధానం. మోదీ తన ప్రసంగంలో జనాభా నియంత్రణ అంశాన్ని ప్రస్తావించారు. జనాభా విస్ఫోటం రాబోయేతరాలకు పలు సమస్యలను సృష్టిస్తుంది. చిన్న కుటుంబ విధానాన్ని అనుసరించేవారు అభివృద్ధికి దోహదం చేస్తారు, ఇదొక రకమైన దేశభక్తి అని ఆయన వివరించారు. జనాభా నియంత్రణ ప్రచారం 1970 దశకం నుంచే సాగుతున్నది. దీనివల్ల ఇప్పటికే కొన్ని ఉన్నతవర్గాల కుటుంబాలు ఒక కుమారుడు లేదా కుమార్తెతో సరిపెట్టుకుంటున్నాయి. సాధారణంగా సామాజిక సమూహాల ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి జనాభా నియంత్రణ పాటించడానికి సంబంధం ఉంటుంది. జనాభా నియంత్రణ అభిలషణీయమైనదే అయినప్పటికీ ప్రభుత్వం ఏ విధానాన్ని అనుసరిస్తుందనే అనుమానాలు నెలకొనడం సహజం. ప్రత్యేకించి అల్పసంఖ్యాక వర్గాలను దృష్టిలో పెట్టుకునే ఈ ఆలోచన చేస్తున్నారా, బలహీన వర్గాలపై ఈ ప్రభావం ఎట్లా ఉంటుందనే చర్చ సాగవచ్చు. అయితే దీనిపై చర్చ జరుగాలని ప్రధాని ప్రతిపాదించారు. ఒకే దేశం ఒకే విధానం అనే మోదీ నినాదం కూడా సమాఖ్య తత్త్వాన్ని కోరుకునే భిన్న ప్రాంతాల వారికి అనుమానాలు కలిగేవిగా ఉన్నాయి. ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనేది కూడా కేంద్రీకృత విధానంలో భాగం కావచ్చు.

## పీఎంపాలెంలో నూతనంగా పోస్టాఫీసు ప్రారంభం




మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డు పరిధిలో గల రత్నగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీ చివరి బస్ స్టాప్ ఎం ఐ జి - 2-25 లో శుక్రవారం రత్నగిరి పోస్ట్ ఆఫీస్( తపాలా కార్యాలయము) ను విశాఖ జిల్లా పోస్ట్ ఆఫీస్ లా సీనియర్ సూపరిండెంట్ సోమశేఖర రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పోర్టులో మూసివేసిన పోస్ట్ ఆఫీస్ ను డిమాండ్కు అనుగుణంగా పీఎం పాలెం లో ఈ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభిస్తున్నామని తెలిపారు, ఈ పోస్ట్ ఆఫీస్ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని అన్ని రకాల పోస్టల్ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు అలాగే మరో పది రోజుల్లో ఇక్కడే ఆధార్ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు, నూతన తపాలా కార్యాలయం ఏర్పాటుతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో తపాలా కార్యాలయ సిబ్బంది, సీనియర్ సిటిజెన్స్ సుదర్శన్ రావు, కామేశ్వరరావు, షేక్ సుభాని, రత్నాకరుడు పాల్గొన్నారు.

## విఆర్ఏ కుమార్‌కు ప్రతిభ పురస్కారం



గాజువాక: స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా రాష్ట్రప్రభుత్వం ప్రతీ ఏడాది ఉత్తమ సేవలకు గుర్తింపుగా పురస్కారాలనందించడం ఆనవాయితాగా వస్తున్నవిషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో 73వ స్వాతంత్ర్యం దినోత్సవం సంధర్భంగా పలువురికి పురష్కారాలను అందజేయడంజరిగింది. దీంట్లో భాగంగా పారిశ్రామిక ప్రాంతం మల్కాపురంలో నివాసం ఉంటూ, అర్బన్ ములగాడ మండలం రెవెన్యూ కార్యాలయంలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి.వి.పి.కుమార్‌కు రెవెన్యూ ఎయిర్‌పోర్టు ప్రొటోకాల్ విభాగానికి సంబంధించి చేసిన సేవలను గుర్తింపుగా ప్రతిభ పురష్కారాన్ని అందజేసారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 73వస్వాతంత్ర్యం వేడుకలలో రాష్ట్ర మంత్రి వర్యులు, జిల్లా ఇంచార్జ్ మంత్రి మోపిదేవి వెంకటరమణ చేతులుమీదుగా కుమార్‌కు ప్రతిభాపురష్కార్ అవార్డును బహుకరించి అభినంధించారు. ఈ సంధర్భంగా కుమార్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో తన ప్రతిభను గుర్తించి తనకు ఈ అవార్డు రావడానికి కారణమైన కలెక్టర్, ములగాడ తహాశీల్దార్, ఆర్ఐ, విఆర్ఓ, ఇతర అధికారులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.

## అరకు కాఫీ మ్యూజియనికి పర్యాటకుల తాకిడి



చీడికాడ : అరకు కాఫీ అంటే దేశంలోనె కాదు.. ప్రపంచంలో నలుమూలలా ఆయా దేశాల నుండి టూరిస్టులు అధిక సంఖ్యలో వచ్చి సందర్శించి అరకు కాఫీ తాగి అమృతంలా ఉందాని చెప్పు కొంటూ తమ తమ, రాష్ట్రాల్లో దేశాల్లో చాటుకోని చెపుతుంటారు. అలాంటి అరకు కాఫీ మ్యూజియం శుక్రవారం పర్యాటకుల అధికంగా తాకిడితో కిట కిట లాడింది.

## అన్న క్యాంటీన్ల మూసివేత దుర్మార్గం



శ్రీకాకుళం: శుక్రవారం శ్రీకాకుళం నగర కార్పొరేషన్ 7 రోడ్స్ జంక్షన్ దరి గత టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ మూసివేతకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శ్రీకాకుళం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి అమ్మ గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యం లో భారీఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది , ఈ కార్యక్రమంలో పాలుగొన్న టీడీపీ శాసనసభ ఉపనాయకులు కింజరాపు అచ్చెన్నాయుడు , మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి , జిల్లా టీడీపీ అధ్యక్షులు గౌతు శిరీషా , జడ్పీ మాజీ ఛైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మి , వీరు మాట్లాడుతూ పేదవాని కి 5 /కే అన్నంపెట్టి ఆకలి తీర్చే అద్భుతమైన పథకం అన్న క్యాంటీన్ అని బలహీన వర్గాలు ,పేదల ఆకలి తీర్చాలన్న లక్ష్యం తో అన్న ఎన్టీఆర్ ఆశయ సాధనకై చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గత టీడీపీ ప్రభుత్వ హయం లో నెలకొల్పారని , కానీ జగన్ సీఎం అయ్యాక అన్న కాంటీన్స్ మూసివేశారని ఈ నిర్ణయం వలన లక్షలాదిమంది ప్రజలు చాలా ఇబ్బందులు ,బాధలు పడుతున్నారని , ప్రజా శ్రేయస్సు కోసం ఎవరైనా పని చేయాలనీ చంద్రబాబునాయుడు పెట్టిన పథకం అని కక్షతో రద్దు చేయడం తగదని వెంటనే అన్న కాంటీన్ లు తెరవాలని వారు డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమం నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ నిర్వహించగా జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షులు చౌదరిబాబ్జి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు సింతు సుధాకర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుమ్మా నాగరాజు, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు పీస వెంకటరమణ, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం, జామి భీమశంకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పాండ్రంకి శంకర్, ఎస్.వి. రమణ మాదిగ, ప్రకాష్, బాబు మాట్లాడారు.

ప్రజలు చాల పెద్దసంఖ్యలో హాజరై వైసీపీ ప్రభుత్వం 2 నెలలో చేసిన ప్రజావ్యతిరేక నిర్ణయాలపై మాట్లాడి ఈ ధర్నాకు సంఘీభావం తెలిపారు ,

ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ డైరెక్టర్‌లు , నగర టీడీపీ డివిజన్ ఇన్చార్జిస్ ,మహిళా నాయకులు మాజీ ఎంపీపీలు, గార, రూరల్ మండల పార్టీ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు , మాజీ కౌన్సిలర్లు , మాజీ సర్పంచులు , మాజీ , ఎంపీటీసీలు, పార్టీ క్యాడర్, తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు కార్యకలాపాల సందర్శన



అమితాబ్ కుమార్, ఐ ఆర్ ఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ మరియు బృందం పర్యటించింది. విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ డిప్యూటీ ఛైర్మన్ పి ఎల్ హరినాథ్ డైరెక్టర్ జెనరల్ కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోర్ట్ కార్యకలాపాలను డైరెక్టర్ జెనరల్ బృందం క్రూజ్ లాంచ్‌లో పర్యటించి పరిశీలించారు. పోర్ట్ డెప్యూటీ ఛైర్మన్ పోర్ట్‌లో జరుగుతున్న వ్యాపార కార్యకలాపాలు, ఎగుమతులు దిగుమతులు, మౌలిక వసతులు వంటి అంశాలను బృందానికి వివరించారు. పోర్ట్‌లో జరుగుతున్న వ్యాపార అభివృద్ధి కార్యకలాపాలపై డైరెక్టర్ జెనరల్ సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పోర్ట్ విభాగాధిపతి లు సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు..

## మూసిన అన్నక్యాంటీన్‌లను వెంటనే తెరవాలి



గాజువాక: పేదవాడికి రూ.5లకే పట్టెడన్నం అందించేందుకు తెదేపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న కేంటీన్‌లను మూసివేయడం దారుణమని తక్షణమే వాటిని తెరిచి అందుబాటులోనికి తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వాన్ని గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. శుక్రవారం ఉడా డబల్‌రోడ్డు జంక్షన్‌వద్ద తెదేపా శ్రేణులు ఆధ్వర్యంలో అన్న కేంటీన్‌లను తెరవాలంటూ దర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మౌళిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలం అయ్యిందని ధ్వజమెత్తారు. చెప్పిందొకటి చేసిందోకటిగా ఉందని దీనివలన ప్రజలు పలు ఇబ్బందులకు లోనవుతున్నారని అన్నారు. మూసిన అన్నాకెంటీన్‌లను తక్షణమే తెరవాలని, లేనియెడల భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి మాజీ కార్పోరేటర్లు రఫీ, పల్లాశ్రీనివాసరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలి



చోడవరం : ప్రభుత్వం పశువైద్యశాఖద్వారా అందిస్తున్న గాలి కుంటు వ్యాధి టీకాలను రైతులు తమ పశువులకు తప్పనిసరిగా వేయించి సద్వినియోగం చేసుకోవాలని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు.మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో పాలకేంద్రం వద్ద గాలి కుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకు ముందు పశు సంవర్ధక శాఖ డెప్యూటీ డైరెక్టర్ ఎన్ కురుణాకర్ మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి సెప్టెంబరు 15 వరకు నెల రోజుల పాటు జరిగే ఈ గాలి కుంటువ్యాధి టీకాల కార్యక్రమం ద్వారా విశాఖ డివిజన్‌లో సుమారు మూడు లక్షల పశువులకు టీకాలు వేసేందుకు లక్ష్యం ఏర్పరచుకోవడం జరిగిందన్నారు. అలాగే ఏదైనా విపత్తుల వలన పేద రైతుల పశువులు మరణిస్తే పాడి పశువుకు 30 వేలు నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం పొందేందుకు పశువుకు తప్పనిసరిగా ఇనాఫ్ టేగింగ్ వేయించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో చోడవరం పశువైద్యశాల ఏడి చిన్నంనాయుడు, గవరవరం పశువైధ్యాధికారి టి.ప్రశాంత్‌కుమార్, శివకుమార్, అరుణకిరణ్,బొడ్డేడ సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు సూరిశెట్టి నాగదుర్గ గోవింద, పిల్లల గోవింద, శరగడం నాగేశ్వరరావు,ఏడువాక సత్యారావు,మొల్లి సోమునాయుడు,పాల సంఘం అధ్యక్షులు వియ్యపు సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకే ప్రాధాన్యత



( మొదటి పేజీ తరువాయి )

వికాస కేంద్రాన్ని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో రాష్ట్ర పర్యాటక, యువజన, క్రీడల శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. రాష్ట్ర ప్రాధికార సంస్థ నిధులను విడుదల చేయగా రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఈ క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మించింది. రాష్ట్రంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిర్మించిన మొట్టమొదటి క్రీడా వికాస కేంద్రం. ప్రారంభించిన అనంతరం ఇద్దరు మంత్రులు బాడ్మింటన్ క్రీడను ఆడి కోర్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను శ్రీకాకుళం జిల్లా అందించిందన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు అనేక ప్రాచీన దేవాలయాలు, భౌద్ధ స్థలాలు ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటామని, టూరిస్ట్ సర్క్యూట్ ను అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రణస్థలం క్రీడా వికాస కేంద్రానికి వై యస్ ఆర్ పేరు పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ చదవాలని అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటు చేస్తే 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు కల్పించాలని చట్టం తీసుకువచ్చామని అన్నారు. రెండు నెలల్లో 4 లక్షల ఉద్యోగాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇప్పటికే వాలంటీర్ల వ్యవస్థలో ఉద్యోగ కల్పన జరిగిందని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సీఎం ధ్యేయమని మంత్రి ముత్తంశెట్టి అన్నారు. ముఖ్యమంత్రి కూడా క్రీడాకారుడేనని ఆయన చెప్పారు. ప్రతీ ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి కృష్ణ దాస్ మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి మూలమన్నారు. క్రీడలు వలన చదువులో తక్కువ మార్కులు వచ్చినా అనేక ఉద్యోగాలు వచ్చాయని మంత్రి తెలిపారు.

క్రీడాకారులకు సమాజంలో గొప్ప గౌరవం ఉంటుందని, ప్రపంచంలో క్రీడాకారులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని మంత్రి అన్నారు. క్రీడలకు బడ్జెట్ పెంపుదల చేయాలని తద్వారా సమాజం ఆరోగ్యవంతంగా తయారు అవుతుందని అన్నారు. బడ్జెట్ పెంచడం వలన క్రీడా సౌకర్యాలు మెరుగుపరచడం వలన ఎక్కువ మంది క్రీడలు, వ్యాయామంలో పాల్గొంటారని చెప్పారు. సి ఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ శ్రీకాకుళంలో 20,21,22 తేదీల్లో జరుగుతుందని అన్నారు. అవకాశం ఉంటే రణస్థలంలో ఒక మ్యాచ్ ను ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి మంచి ఆలోచనలు కలిగిన వ్యక్తి అని, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించుటకు సీఎం కృషి చేస్తున్నారని అన్నారు.

## ఘనంగా సర్దార్ గౌతులచ్చన్న 111వ జయంతి ఉత్సవాలు



గాజువాక: జీవీయంసీ 53వ వార్డు కణితికాలనీ శెట్టిబలిజ వీధిలో రదాలమ్మ శెట్టిబలిజ సేవ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ గౌతులచ్చన్న 111వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రామానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి, గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య పాల్గొని గౌతలచ్చన్న విగ్రాహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గౌతలచ్చన్న దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.వేణుబాబు, గెడ్డాడ ఈశ్వరావు, గెడ్డాడ రాంబాబు, దుగ్గపు దానప్పలు, ముద్దపు దామోదర్ బొడ్డ గోవిందా, పోతలకృష్ణ, జి.చిన్నఅప్పన్న, కె.మహేష్, పి.రమణ, ఎ.నూకరాజు, కె.రవికుమార్‌దాస్, శివారెడ్డి, కె.రమేష్‌బాబు, తదితరులుపాల్గొన్నారు.

## మందులు వాడటం ద్వారా టీబిని పూర్తిగా నియంత్రించవచ్చు

చోడవరం : క్షయవ్యాధి నివారణకు సకాలంలో మందులు వాడటం ద్వారా పూర్తిగా నియంత్రించవచ్చని చోడవరం యూనిట్ క్షయనివారణాధికారి డాక్టర్ అప్పారావునాయుడు అన్నారు. వడ్డాది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం చోడవరం టీ.బి యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని గౌరీపట్నం గ్రామంలో టి.బి.నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేసి, మానవహారం నిర్వహించి టి.బి.పై అవగాహన కల్పించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

ASTROLOGY
శ్రీ శ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

## బాలికల పాఠశాలలో కుష్టు నివారణపై అవగాహన



కుష్టు వ్యాధి లక్షణాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అనంతగిరి వైద్య సిబ్బంది

అనంతగిరి :అనంతగిరి మండల కేంద్రంలో జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బాలికల1 బాలికల2 పాఠశాలలో శుక్రవారం స్థానిక ప్రాధమిక. ఆరోగ్య సిబ్బంది విద్యార్థినులకు కుష్టువ్యాధిపై విస్త త అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిహెచ్ఎస్ఎన్, ధనమ్మ విద్యార్థుల నుద్దే శించి మాట్లాడుతూ కుష్టువ్యాది లక్షణాలు ముందుగా గ్రహించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## గెడ్డ వాలు గోడ ఏర్పాటు చేయాలి



గెడ్డ వాలు గోడ మంజూరు చేయాలని మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేత

అనంతగిరి : అనంతగరి మండలంలోని అనంతగిరి పంచాయతీ బొడ్డచెట్టు కోలని గ్రామానికి భారీ వర్షాలకు వరద ముప్పు పొంఉందని వెంటనె గెడ్డ వాలు గోడ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులుమాజీ ఎమ్పీటీసీ దీసరి గంగరాజు, మొసియా, ఆధ్వర్యాన తాహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సీనియర్ అసిటెంట్ కృష్ణారావు కు వినతి పత్రం అందజేశారు.

## కామిశెట్టికి ఘన నివాళి

యానాం : మాజీ మేయర్, దివంగతనేత కామిశెట్టి వేణుగోపాలరావునాయుడుకు యానాంలోని అధికార లు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆయన జయంతి కార్యక్రమాన్ని స్థానిక సమాచారశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. ఫెర్రిరోడ్డులో గల ఆయన విగ్రహానికి యానాం పరిపాలనాధికారి శివరాజ్ మీనా, మున్సిపల్ కమీషనర్ జి.గౌరిసరోజాలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వివరించారు. కా ర్యక్రమంలో సమాచారశాఖాధికారి కాళ్ల సత్యనారాయణ, పువ్వల నాగేశ్వరరావు, నారద్, గూటం రాంబాబు, రాజు తదితరలు పాల్గొన్నారు.



21వవార్డు మహారాణిపేట, సాలిపేట ఏరియాలో కింగ్‌జార్జ్ హాస్పిటల్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్‌నందు రూ.5లకే సుమారుగా 300మందికి పైగా భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం నిలిపివేసిన అన్న క్యాంటీన్లు తెరిచి పేదవారి కడుపుకోత తీర్చాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. మరలా అన్న క్యాంటీన్ తెరిచేంతవరకు తన సొంత నిధులతో రూ.5లకే మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు పేదల పాలిట పెన్నిధి వాసుపల్లి గణేష్‌కుమార్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బాపూ ఆనంద్, పరదేశి యాదవ్, బుచ్చా రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యెనుముల శ్రీనివాసరావుకు అభినందనలు

**ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు, మరియు డా లంకపల్లి బుల్లయ్య కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డా జి.మధుకుమార్**



విశాఖసిటీ : స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం లో క్రీడా చార్యులుగా పనిచేయుచున్న యెనుముల శ్రీనివాసరావు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధిపతి డా.విజయ్ మోహన్ పర్యవేక్షణలో ఎ స్టడీ ఆన్ ది రిలేషన్ షిప్ బిట్వీన్ డిఫరెంట్ సెలెక్టెడ్ సైకలాజికల్ వేరియబుల్స్ ఎమాంగ్ ఇంటర్ యూనివర్సిటీ లెవెల్ బాడీబిల్డర్స్ అండ్ వైయిట్ లిఫ్టర్స్ ఆఫ్ ఆంధ్ర యూనివర్సిటీ అనే అంశంపై సమర్పించిన పరిశోధన పత్రంకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పి.హెచ్ డి. అవార్డు ప్రొసీడింగ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు, మరియు డా.లంకపల్లి బుల్లయ్య కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డా.జి.మధుకుమార్ తదితరులు అభినందించారు.

## తాణాంలో ఘనంగా కెవిఆర్ పుట్టినరోజు వేడుకలు

**మాజీ ఎమ్మెల్యే గండిబాబ్జి, బండారు అప్పలనాయుడు హాజరు**



పరవాడ: పరవాడ మండలము తాణాం గ్రామంలో గల మాజీ అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కన్నూరు వెంకటరమణ జన్మదిన వేడుకులు గురువారము ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ ఎమ్మెల్యేగండిబాబ్జి, టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు హజరై పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదానశిభరానికి ప్రజలు వద్దనుండి విశేష స్పందన లభిం చింది.ఈరక్తదానశిభరములో డబైమంది యువత స్వచ్ఛంధంగా పాల్గొన్నారు.

అనంతరము అతిథిలు మాట్లాడుతూ కన్నూరు వెంకట రమణ జన్మదినం సందర్భంగా ఇటువంటి రక్తదాన శిభిరాన్ని చేపట్టడము ఎంతోమంచిది అని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు గోర్లి శ్రీనువాస్, కావలి వెంకటి లక్ష్మి రాజు, వర్రీ పరిదేశి నాయుడు, గొర్లి గోపాలకృష్ణ, మాజీ వార్డు మెంబర్స్, కెవిఅర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో పదిపాయింట్లు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు



విశాఖపట్నం: పదవతరగతిలో 2018-2019లో పదికి పది పాయింట్లు సాధించిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి రూ.10,000లు చెక్కులను అందజేశారు. కంచరపాలెంలో ఎన్ హెచ్-5లో ఉన్న గిరీఫా శ్రీ చైతన్య పాఠశాలలో చదివిన విద్యార్థులు కె.భవానీగణేష్, కె.మోహన్, పి.గణేష్, బి.ప్రవళిక దేవి, ఎం.హర్ష వర్ధన్‌లకు రూ.10,000లు చొప్పున అందజేసి అభినందించారు. విద్యార్థులు భవి ష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. స్కూలు కరస్పాండెంటు సోమశేఖర్, ప్రిన్సిపాల్ అనూరాధ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ



అనంతగిరి : మండలకేంద్రంలో టిబి వ్యతిరేక దినం పురస్కరించుకొని స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టిబి పై అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో ప్రాదమికారోగ్యకేంద్రం నుండి కొత్తవలసవరకు టిబి లేనిఆంధ్రప్రదేశ్ ని చూద్దాం చూద్దాం అను నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

## సిఎస్ఆర్ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలి

**- సిఎస్ఆర్ నిధులతోనే బ్రాండిక్స్ ఉచిత వైద్య సేవలు - ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు**



అచ్యుతాపురం : సిఎస్ఆర్ నిధులు దుర్వినియోగం కాకుండ చూడాలని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి. రమణ మూర్తి రాజు (కన్న బాబు రాజు) అన్నారు. గురువారం ఏషియన్ పెయింట్స్ నిరోగ్ ఉచిత సంచార వైద్య సేవలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య సేవలను ఉప యోగించు కోవాలన్నారు. బ్రాండిక్స్ ఉచిత వైద్య సేవలు సిఎస్ఆర్ నిధులుతోనే చేపడుతున్నారని అయితే తన సొంత నిధులతో చేస్తున్నట్లు ఫొటోలు పెడుతున్నారని ఇది ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ యు సుకుమార వర్మ (తేజ) ఏషియన్ పెయింట్స్ పరిశ్రమ జీఎం రాజీవ్ గుప్త, హెచ్ ఆర్ హెడ్ సంజీవి కుమార్, హెచ్ ఆర్ లు శివప్రసాద్, రత్నాకర్ మండల వైసిపి నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

## బొద్దపువానిపాలెం రచ్చబండలో అధీప్‌రాజ్



పరవాడ: రాష్ట్రాభివృద్ధి వైసీపీ ప్రభుత్వముతోనే సాద్యపడుతుందనీ పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డిఅదీప్ రాజ్ అన్నారు.శుక్రవారము బొద్దపువానిపాలెంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరము అయన మాట్లడుతూ ప్రజాసమస్యలు పరిష్కరముకోసమే రచ్చబండ కార్యక్రమం నిర్వహించుబడుతుందనీ అన్నారు.నేరుగా ప్రజలుదగ్గరికివెళ్ళి ప్రజలుసమస్యలును తెలుసుకోని, అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి తక్షణమేపరిష్కరిస్తామనీ అన్నారు. ప్రజలకు, ప్రభుత్వనికి మద్యవారిదిలా పనిచేయటానికి రాష్ట్రపభుత్వము వాలెంటర్లును నియమించిందనీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు అన్ని నేరుగావాలెంటర్లు ప్రజలుకు అందిజేస్తారుఅనీతెలిపారు. రాష్ట్రఅభివృద్ధి వైసిపితోనే సాద్యపడుతుందనీ ఈసందర్భంగా అయనఅన్నారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ గంగాదర్ రావు,ఎమ్ డిఒ కరుణాకుమారి,ఇఒఅర్ డి.పద్మజ, వైసిపి రాష్టసిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, జిల్లా ప్రదానకార్యదర్శి చుక్కరామునాయుడు, మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు,ఎఫ్ సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు, బొద్దపుచిన్నారావు,బండారు రామూరావు, గోర్లిగోపి, వెన్నెల సన్యాశిరావు, పైలటివిఅప్పారావు, బొండాశ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

## సర్వశిక్షా అభియాన్‌లో ఉపాధ్యాయుల డెప్యుటేషన్లు రద్దు చేయాలి

అనకాపల్లి : ఉపాద్యాయులు, భాషా పండితుల కొరతతో అల్లాడుతున్న విద్యాశాఖలో సర్వశిక్షా అభియాన్ కోసం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను డెప్యుటేషన్ మీద పనిచేయించడం ప్రభుత్వం తక్షణమే తొలగించాలని జై.అనకాపల్లి సేన అధ్యక్షులు కొణతాల సీతారామ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ పథకంలో అర్హతలున్న నిరుద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలోనైనా నియమించి ఉపాధ్యాయులకు అదనపు భారాన్ని తగ్గించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్య కార్పోరేట్ స్థాయిలో ఉండాలనుకుంటే ఉపాధ్యాయులను కేవలం విద్యకు మాత్రమే వినియోగించాలని, అదే సమయంలో విద్యార్థుల సంఖ్యను బట్టి అన్ని తరగతలకు ఉపాధ్యాయులను నియమిండంతోపాటు, ఖాళీగా ఉన్న గ్రేడ్1, గ్రేడ్2 భాషాపండితులను నియమించడం ద్వారా విద్యార్థులకి తెలుగు, హిందీ, ఇంగ్లీషు సబ్జెక్టుల పాఠ్యాంశాలు కొరత లేకుండా జరిగే అవకాశం వుంటుందన్నారు.

సర్వశిక్షా అభియాన్ పథకం కోసం అర్హతలున్న నిరుద్యోగులను నియమించడం ద్వారా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యం కూడా నెరవేరుతుందని సూచించారు. లేదంటే ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోస్థాయి విద్య అందించాలనే లక్ష్యానికి పూర్తిగా తూట్లు పడిపోతాయని అన్నారు. జై అనకాపల్లిసేన ప్రజా సమస్యలే కాకుండా, విద్యార్ధినీ విద్యార్థుల సమస్యలపైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందని సీతారాం తెలిపారు.

## 18న జిల్లా గ్రామ రెవెన్యూ అధికార్ల సర్వసభ్య సమావేశం

సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 9.30ని,,లకు విశాఖపట్నం జిల్లా గ్రామ రెవెన్యూ అధికార్లు సంఘ సర్వ సభ్య సమావేశం నిర్వహించునట్లు జిల్లా గ్రామ రెవెన్యూ విఆర్వో సంఘం అధ్యక్షులు సబ్బవరపు త్రినాధరామకాసు శుక్రవారం విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశం ఈ నెల 25వ తేదీన విజయవాడలో జరుగబోయే సదస్సు విజయవంతం చేయుటకు కార్యాచరణ రూపొందించుటకు చర్చించబడునని తెలిపారు. కావున జిల్లాలో ఉన్న గ్రామీణ రెవెన్యూ అధికార్లు అందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.40/2018 in I.P.37/2012**

Between :
1.Sri Thatikonda Venkata Vijayalakshmi
2. Sri. Venkata Kamesh Gupta ... Petitioners
And
Sri. Kolluru Nanalu and others ... Respondents

**NOTICE**

To, **RESPONDENTS :**
**R-1: Kolluru Nanalu**, S/o. Setty, Hindu, aged about 48 Years, Business, C/o. Balaji Medicals, D.No. 12-3-2, Old Bus Stand, Anakapalli, Visakhapatnam District **....Respondent No : 45**
**R-2: Konathala Ramu,** S/o. Satyanarayana, Hindu, aged about 45 Years, Business, R/at D.No. 18-2-3, Aggimari Chettu, Ramalayam Veedhi, Anakapalle, Visakhapatnam District. **...Respondent No : 63**
**R-3: Karri Babi,** S/o. Satyanarayana, Hindu, aged about 40 years, Business, D.No.2-31, Satyanarayana Puram, Rural Police Station Backside, Anakapalle, Visakhapatnam District. **...Respondent No : 70**

Please take notice that above named petitioners has instituted the above I.A.40/2018 in I.P.37/2012 against all of you for to set aside the dismissal order in I.A.40/2018 and the matter stands posted to **03-09-2019** for your appearance. Therefore you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **03-09-2019** at **10:30** A.M in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**P.S.N. RAJU,** Advocate
Visakhapatnam. Cell: 98480 20777

**IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**I.A. 286/2018 in A.S.149/2018**

Between :
Smt. Chakka Chandana ...Petitioner /Appellant
And
Dhommeti Venkata Satyanarayana & another ...Respondents

**I.A. NOTICE**

To,
**Resondent No.1**
**Dhommeti Venkata Satyanarayana,**
S/o. Saheb Setty, Hindu, aged about 48 years,
C/o. Nakka Anup Kumar,
MIG-I-172, Gollalapalem Colony,
Shriharipuram, Visakhapatnam.

Please take notice that the above named appellant filed the I.A.No.286/2018 in A.S.149/2018 for interim injunction restraining the 2nd Respondent, his men, agents and employees from alienating the petition schedule property and the matter stands posted to **04-09-2019** at for your appearance appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-09-2019** at **10:30** A.M in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**P. JAGAN MONAN RAO**
**S.V. KRISHNAM RAJU,**
Advocates
Visakhapatnam. Cell:9440788809

**IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**A.S.149/2018**

Between :
Smt. Chakka Chandana ...Appellant
And
Dhommeti Venkata Satyanarayana & another ...Respondents

**NOTICE**

To,
**Resondent No.1**
**Dhommeti Venkata Satyanarayana,**
S/o. Saheb Setty, Hindu, aged about 48 years,
C/o. Nakka Anup Kumar,
MIG-I-172, Gollalapalem Colony,
Shriharipuram, Visakhapatnam.

Please take notice that the above named appellant filed the above appeal challenging the decree and judgment dated 31-03-2018 passed in O.S. No.1104/2008 by the Hon'ble IV Addl. Senior Civil Judge, Visakhapatnam and the matter stands posted to **04-09-2019** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-09-2019** at **10:30** A.M in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**P. JAGAN MONAN RAO**
**S.V. KRISHNAM RAJU,**
Advocates
Visakhapatnam. Cell:9440788809

# పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నిలిపివేతతో విశాఖకి మంచినీటి ప్రమాదం

### - రాష్ట్ర ప్రభుత్వం సత్వరం చర్యలు తీసుకోవాలి - స్థానిక మంత్రి స్పందించాలి -సిపిఎం డిమాండ్



విశాఖపట్నం : పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలు నిలిపి వేయాలని నేషనల్ గ్రీన్‌ట్రిబ్యునల్ (ఎంజిటి) ఆదేశాలు ఇచ్చింది. గత మూడు రోజుల నుండి పురుషోత్తపట్నం లిఫ్ట్ నుండి ఏలేశ్వరం జలాశయానికి నీరు పూర్తిగా ఆగిపోయింది. ఈ చర్యలతో విశాఖ నగరం మంచినీటి ప్రమాదంలో పడింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలి. నేషనల్ ట్రిబ్యునల్ ఆదేశాలు నిలిపివేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, స్థానిక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ స్పందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖనగర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

1638 కోట్లతో గోదావరి నది మీద తూర్పుగోదావరి జిల్లా, సీతా నగరం మండలం, పురుషోత్తపట్నం వద్ద ఈ లిఫ్టను ఇటీవల నిర్మిం చారు, గత ఐదు నెలల నుండి విశాఖ నగరం పూర్తిగా ఏలేశ్వరం నుండి వస్తున్న నీటి మీదే ఆధారపడి ఉంది. నగరానికి సరఫరా అవుతున్న తాటిపూడి, రైవాడ, మేఘాద్రిగెడ్డ రిజర్వాయర్లు నీరు తగిన కనీస స్థాయిలో లేక పోవడంతో విశాఖ నగర ప్రజల మంచి నీటి సమస్య రోజురోజుకి ప్రమాదకరంగా మారుతుంది. ప్రస్తుతత రాష్ట్రవ్యాప్తంగా వర్షాల వల్ల జలాశయాలు నిండుతున్న విశాఖ జిల్లాలోని జలాశయాలకు నామ మాత్రమైన నీరు చేరింది. తాటి పూడి 261 అడుగులు, రైవాడ 102 అడుగులు, మేఘాద్రిగెడ్డ 46 అడుగులు వరకే నీరు చేరింది. కనీసం సగం వరకు కూడా రిజ ర్వాయర్లు నిండలేదు. ముడసర్లోవ, గోస్తనీ లలో నీరు లేదు. ఇప్పుడు ఏలేశ్వరం రిజ ర్వాయర్ కూడా పూర్తిగా నిండలేదు. 25 టీఎంసీలు సామర్థ్యం ఉన్న ప్రస్తుతం 15 టిఎంసిల నీరు ఉంది. ఈ నీరు ఈ ప్రాజెక్టు క్రింద ఉన్న వ్యవసాయానికి అలాగే విశాఖ ప్రజల నీటి అవసరాలకు ఉపయోగించుకోవాలి. పురుషోత్తపట్నం లిఫ్ట్ ఆగిపోవడం వల్ల ఏలేశ్వరం నుండి విశాఖకు వచ్చే నీరు చాలా తగ్గిపోతుంది. ప్రస్తుతం ఏలేశ్వరం లోని నీరు విశాఖకు మహాఅయితే నాలుగు నెలలు కూడా వస్తుందని చెప్ప లేం. వర్షాలు కురవకపోతే ఏలేశ్వరం జలాశయానికి నీరు అదనంగా వచ్చే అవకాశం కూడా ఉండదు. విశాఖకు మంచినీటి సరఫరాపై గత ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టలేదు. అనేక జలాశయాలు ఉన్న తీవ్ర అశ్రద్ధ చూపాయి. నిరుపయోగంగా మారిన స్మార్ట్‌సిటీ కి ఇచ్చిన ప్రాధాన్యత ప్రజల ప్రాణాధారమైన మంచినీటి పరిష్కారానికి చర్యలు చేపట్టలేదు. 24 గంటలు మంచినీటి సరఫరా మంచి నీటిని వ్యాపారం చేయడానికి ఉచ్చుకత చూపిస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు నిలిపివేసేందుకు చర్యలు వేగంగా తీసుకోవాలి. స్థానిక మంత్రి, ఎంపి, ఎంఎల్‌ఏలు నిర్లక్ష్యాన్ని వీడి విశాఖకు మంచినీటి సరఫరా ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని సిపిఐ(ఎం) పార్టీ కోరుచున్నది.

# అన్న క్యాంటీన్లు తెరిపించాలంటూ టీడీపి భారీ ర్యాలీ

### - వైసీపీ అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలి : చోడవరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



కొత్తూరు జంక్షన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజు, టీడీపీ నాయకులు

చోడవరం : రాష్ట్రంలో మూత పడ్డ అన్న క్యాంటీన్లను ప్రభుత్వం వెంటనే తెరిపించాలంటూ చోడవరం మాజీ శాసన సభ్యులు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు టీడీపి శ్రేణులతో కలసి శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పాతబస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం కొత్తూరు జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నిరసన చేపడు తున్నామని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలని లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, తక్షణం అన్నకేంటీన్లు తెరిపించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ గూనూరు మళ్లు నాయుడు, మాజీ ఎం.పీ.పీ పెదబాబు, మాజీ జెడ్.పి.టీసీ సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగగంగాధర్, మార్కెట్ కమిటీ మాజీఛైర్మన్ మజ్జి గౌరీశంకర్, కోటవీధి టీడీపి నాయకులు ముడుసు గోవింద, యడ్లవీధి టీడీపి నాయకులు మాదిరెడ్డి జోగి నాయుడు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు జెట్టి మాణిక్యం, వేగి శ్రీనివాసరావు, ఏడువాక లక్ష్మణకుమార్, కేదారిశెట్టి గుప్తా, నాగులా పల్లి సూర్యనారాయణ, టీడీపీ నాయకులు బొడ్డపాటి లక్ష్మణరావు, పీలా వెంకట గణేష్, దేవరపల్లి వెంకట అప్పారావు, వేగి ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యానాంలో కోకోనట్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు!

యానాం : హైదరాబాద్లో కోకోనట్ బోర్డు మీటింగ్ నిర్వహణ తొలి ధప యానాంలో... రెండో దఫ కోనసీమలో మంత్రి మల్లాడి కృష్ణారావు యానాం, ఆగస్టు 16: కేంద్రపాలిత ప్రాంతమైనా యానాం నియోజకవర్గం పరిధిలో కోకోనట్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని పుదు చ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఈమేరకు హైదరాబాద్ లో జరిగిన కోకోనట్ బోర్డు మీటింగ్లో ఆయన పాల్గొన్నారు. ఇందుకు సంబంది చిన వివరాలకు యానాంమీడియా ప్రతినిధులకు తెలిపారు. కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమశాఖ అదనంలోగల నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెషన్ మేనేజ్మెంట్ (మెనెజ్)డైరెక్టర్ జనరల్, ఐఎఎస్ అధికారిణి బి.ఉషారాణి నేతృత్వంలో సమావేశం జరిగిందన్నారు. ఇటీవల దుబాయ్ పర్యటనకు వెళ్ళిన మంత్రి మల్లాడి కృష్ణారావు అక్కడ ఉన్న భారతీయులలో తెలుగువారైనా పలువురు వ్యాపార ప్రతినిధులతో సమావేశమయ్యారు. వారికి అక్కడ ఉన్న కోకోనట్ పరిశ్రమకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వసాధరణంగా కొబ్బరితో సూమారు ఐదు వరకు ఉత్పత్తులు వస్తాయని తెలుసు కాని వారు కోబ్బరితో వందకుపైగా ఉత్పత్తులు చేస్తు కొన్ని ఉత్పత్తులలో ప్రపంచ స్థాయిలో ముడో స్థానం, మరికొన్ని ఉత్పత్తులలో మొదటి,రెండు స్థానల్లో ఉన్నారు. కొబ్బరి ఉత్పత్తులకు యానాం, కోనసీమ ప్రాంతలు అనువుగా ఉంటాయని కోరడంతో వారు రెండు రోజుల క్రితం యానాం, కోనసీమ వచ్చి పలు ప్రాంతాలను పర్యాటించడం జరిగింది. ఈ నేపథ్యంలో తొలివిడత యానాంలోను, రెండవ విడతలో కోనసీమ ప్రాంతలైనా ముమ్మిడి వరం, అమలాపురం ప్రాంతాల్లో పరిశ్రమ ఏర్పాటుచేయ్యలని కోరటం జరిగింది. వారు సానుకూలంగా స్పందించడంతో హైదరాబాద్లో కోకోనట్ బోర్డు మీటింగ్ ఏర్పాటు చేసారు. సమావేశంలో పుదుచ్చేరి అరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, మేనేజ్‌మెంట్ డైరెక్టర్ జనరల్, ఐఎఎస్ అధికారిణి బి.ఉషారాణి, ఎస్ఎమ్ఇజి డిస్ట్రిబ్యూటర్ సిఇఓ ఇందుమౌళి, విశాఖ ట్రేడ్రస్ సిఇఓ కెవిబిఎన్ మూర్తి, శ్రీఅరోనిక్ ప్రతినిధి శ్రీరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లాడి మల్లాడి మాట్లాడుతు పరిశ్రమ ఏర్పాటుకు సంబందించి పుదుచ్చేరి ప్రభత్వం, కేంద్ర ప్రభుత్వతో అన్ని అనుమతులతో పాటు పూర్తి స్థాయిలో సహకరారం అందిస్తామన్నారు. పరి శ్రమ ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఇందుకు యానాం, కోనసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు.

### శ్రీ ముత్యాలమ్మతల్లి ఆలయంలో

# మహిళలచే సామూహిక కుంకుమ పూజలు



సబ్బవరం : మండలంలోని చిన గొల్లలపాలెం గ్రామ ప్రజలు ఆరాధ్య దైవమైన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకుని గ్రామ మాజీ ఎంపిటిసి పల్లా సన్యాశిరావు, పల్లా తాతారావు, రొమాల దేముడు, రొమాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పంతులుచే వేదమంత్రాలు నడుమ సుమారు 100 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజలలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం ప్రసాదాలు వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ ఆర్మడ్ పోలీసు ఫోర్స్ పరీక్ష ఆదివారం

### - పరీక్ష కేంద్రాలు 8, హాజరు కానున్న 3040 అభ్యర్థులు - యుపిఎస్సి సెక్షన్ ఆఫీసర్ సుశీల్ కుమార్

విశాఖపట్నం : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సెంట్రల్ ఆర్మడ్ పోలీసు ఫోర్సెస్ పరీక్ష ఏర్పాట్లు పక్కాగా ఉండాలని యుపిఎస్సి సెక్షన్ ఆఫీసర్ సుశీల్ కుమార్ చెప్పారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే అసిస్టెంట్ కమాండెంట్స్ పరీక్ష ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలు ఈ నెల 18 వ తేదీ ఆదివారం నిర్వహిస్తారని, ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు పేపర్ - 1 జనరల్ ఎబిలిటీ, ఇంటలిజెన్స్ పైన ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు పేపర్ - 2 ఉంటుందని, ఇందులో జనరల్ స్టడీస్, ఎస్సే, కాంప్రెహెన్స్ పైన ఉంటుందన్నారు. ఈ పరీక్షలకు నగరంలో 8 పరీక్ష కేంద్రాల్లో 3040 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయం పర్యవేక్షకులు పివి రత్నం పాల్గొని సూచనలు జారీ చేశారు.

8 మంది లైజన్ ఆఫీసర్లు, సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లు సూపర్ వైజర్లుగా ఉంటారని తెలిపారు. విద్యుత్, తాగునీరు, తదితరమైనవి ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. ఈ సమావేశంలో లైజన్ ఆఫీసర్ బి. నాగరాజు,ఎన్ రాజారావు, సంజీవయ్య, కళాశాలల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

# మేనేజ్‌మెంట్ స్కిల్స్ పై అవగాహన



విశాఖసిటీ : స్థానిక డా.లంకపల్లి బుల్లయ్య కళాశాల బ్లాక్ 2 ఎసి సెమినార్ హాల్లో చిన్మయా మిషన్ కు చెందిన స్వామి అనంతానంద కళాశాల అధ్యా పకులను ఉద్దేశించి మేనేజ్‌మెంట్ స్కిల్స్ పై అవగాహన కల్పించే ఆతిధ్య ఉపన్యాసాల ధారావాహిక శీర్షిక ను కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డా జి మధు కుమార్ ప్రారంభించి ఈ ఉపన్యాసాల ద్వారా అధ్యాపకులు తమలో ఉన్న మేనేజ్‌మెంట్ నైపుణ్యం ను పెంపొందించుకోవడానికి దోహద పడుతుంది అని చెప్పారు. కళాశాల డైరెక్టర్ ఎసిసిఎ డా.కె సత్య నారాయణ స్వామిజీని సభకు పరిచయం చేశారు. అనంతరం ధారావాహిక ప్రసంగాలలో ప్రధమంగా కమ్యూనికేషన్ స్కిల్స్ యొక్క ఆవశ్యకతను ప్రస్తావిస్తూ రామా యణంలో సీతా న్వేషణ సందర్భంగా ఋష్యమూక పర్వత ప్రాంతంలో సంచరిస్తూన్న శ్రీరాముడి నుంచి హను మంతుడు ప్రశ్నించిన విధానం లో శ్రీ రాముడు లక్ష్మణునితో హనుమ యొక్క కమ్యూనికేషన్ స్కిల్స్ ను సోదా హరణంగా వివరించారు.ఈ కార్య క్రమంలో అధ్యాపకులు, డీన్స్, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ నిందితుల తరపున వాదించొద్దు

### విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని కోరిన సిఆర్‌పిఎఫ్ సభ్యులు



విశాఖపట్నం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ జిల్లా పెద్దిపాలెం ప్రాథమికోన్నత పాఠశలలో అలంకరణ పనుల్లో వున్న అభం, శుభం తెలియని 3,4 తరగతులు చదువుతున్న ఇద్దరు గిరిజన బాలికలపై అదే పాఠశాలలో లైగింక వేధింపులకు పాల్పడడమే కాకుండా, వికృత చేష్టలను తమ సెల్‌ఫోన్‌లో రికార్డు చేస్తూ సభ్య సమాజం తలదించుకునే సంఘటనకు పాల్పడ్డ ఇద్దరు ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సుందరరావులకు కఠిన శిక్షలు అమలు జరిపే వరకు విశాఖ బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు మానవతా దృక్పథంతో వాదించొద్దని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.మహేశ్వరరెడ్డి, ఛైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు శీతా రాం, బి.రమేష్‌బాబుల నేతృత్వంలో ఫోరం సభ్యులు వినతిపత్రం అందజేశారు.

శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో కలిసి వివిధ దినపత్రికా క్లిప్పింగులు, సంఘటనకు సంబంధించిన బాధ్యుల వివరాలను సీతారాం వివరించారు. లేఖను పరిశీలించిన బి.మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ పసివాడని మొగ్గలపై పైశాచికత్వాన్ని సభ్యసభాజం యావత్తు ఖండిస్తోందన్నారు. ఇటువంటి కామాంధులకు కఠిన శిక్షలు అమలు జరగాలంటే తమ వంతు సామాజక బాధ్యతగా నిందితులు, ఇద్దరు ఉపాధ్యాయుల తర పున వాదించకుండా ఉండేలా విశాఖ బార్ అసోసియేషన్ ప్రత్యేక తీర్మానం చేయడమే కాకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు శీతారాం మాట్లాడుతూ ఇటువంటి కామాంధులైన ఉపాధ్యాయుల వల్ల యావత్ విద్యావ్యవస్థకు మచ్చగా మిగలడం, విద్యార్థుల తల్లి దండ్రుల్లో అభద్రతా భావం ఏర్పడే అవకాశాలెక్కువన్నారు. అధ్యక్షుడిని కలిసిన వారిలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.కొండ బాబు, పి.రాజారావు, శకుంతుల, ఎల్లయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.

# జలమయమైన రహదారులు- చెరువును తలపించిన పంటపొలాలు



జలమయమైన రహదారులు

అనంతగిరి : అనంతగిరి మండలంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది మధ్యాహ్న సమయం వరకు ఎండలు మండి పోయినప్పటికీ మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతములో వాతావరణం మార్పు చెంది వర్షం బాగా కురుసింది సాయంత్రం ఐదు గంటల సమయం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షం కారణంగా పంట పొలాన్ని చెరువులుగా మారిపోయాయి. చూసేందుకు పంట పొలాలు చెరువులు అన్న విధంగా పొలాలు మునిగిపోయాయి, అదేవిధంగా ఘాట్ రోడ్డు పైకి వర్షం రావడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు రహదారుల శాఖ అధికారులు నిర్వహణ సరిగా లేకపోవడంతో రహదారికి ఇరువైపులా మూసుకుపోయాయి వర్షం మీద అంతా పూర్తిగా రహదారిపై చేరింది రహదారిపై నీరు నది వరదలు కనిపించేలా ప్రవహించింది మోకాలు లోతు నీరు ప్రవహించడంతో ఘాట్ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది వరద కారణంగా రహదారిపై వచ్చి చేరడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు భారీ వర్షం కారణంగా మీదుగా ప్రవహించే శారదా నది కాశీపట్నం మీదుగా ప్రవహించే గోస్తనీ నది ప్రవహించే నది పరివాహక ప్రాంతంలో చేపల వేట సాగించారు.

### సాయినార్ కంపెనీలో

## రక్తదాన శిబిరం - విశేష స్పందన




పరవాడ: సాయినార్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ డైరెక్టర్ (పైనాన్స్ )కె.శ్రీదేవిహజరై అమె చేతులు మీదగా జెండాఎగరువేసారు. అనంతరము ఏర్పాటు చేయబడిన రక్తదాన శిభరానికి ఉద్యోగులువద్దనుండి విశేష స్పందన లభించింది. ఉద్యోగులుఅందరూ స్వచ్ఛందంగా పాల్గోనీ రక్తదానంచేసారు.అనంతరము పైనాన్స్ డైరక్టర్ శ్రీదేవి మాట్లడుతూ అన్నిదానాలు కన్నా రక్తదానంమిన్న అని అన్నారు. ఈ రక్తదానం వలన ఎన్నోప్రాణాలును నిలబెట్టవచ్చుఅనీ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌అర్ సినియర్ మేనజర్ నాగేశ్వరావు, ఎగ్జిక్యూటివ్స్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం సత్యసాయి మందిరంలో ఘనంగా మూడవ శుక్రవారం పూజలు



చోడవరం : పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి అమ్మవారికి, స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయం ఆవరణలో సంతోషిమాత అమ్మవారికి మూడవ శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.పాత బస్టాండ్ ఆవరణలో దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో అర్చకులు పి.శివకుమార్ శర్మ కనకదుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు.చోడవరం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో లక్ష్మీదేవికి కుంకుమపూజలు జరిపారు.

# నవోదయ ప్రిన్సిపాల్ తీరుపై తల్లిదండ్రుల ఆందోళన

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలోని నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ అనురాధ వ్యవహరిస్తున్న తీరుపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది స్థానిక మెట్ట కూరు లో గల జవహర్ నవోదయ విద్యాలయంలో గత కొంత కాలంగా విద్యార్థుల పట్ల అదేవిధంగా ఉపాధ్యాయుల పట్ల ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న నిరంకుశ వైఖరి విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది అనురాధ యానాం నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యాలయ నిర్వహణపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఫిర్యాదులు సైతం నవోదయ ఉన్నత అధికారులకు అందుతున్నపటికి చర్యలు చేపట్టక పోవడంతో ఉపాధ్యాయులు సైతం భయాందోళనకు గురవుతున్నారు నవోదయ విద్యాలయం లో తమ పిల్లలకు స్థానం దక్కిందని ఆనందం కన్న ఆమె వ్యవహరిస్తున్న తీరు పట్ల విద్యా సంవ్సరం మధ్యలోనే తమ పిల్లలను బయట పాఠశాలలో జాయిన్ చేస్తున్న పరిస్థితి ఏర్పడింది ఇప్పటికే విద్యార్థుల సంఖ్య తగ్గడమే కాకుండా ఉపాధ్యాయులు సైతం ఈమె వైఖరి తట్టుకోలేక బదిలీపై వెళ్తున్న వైనం నవోదయలో చోటుచేసుకుంది ఈమె ఆగడాలకు అడ్డూ అదుపు లేకపోవడం తో రోజు రోజుకి వివాదాస్పదంగా మారుతుంది ఎప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ప్రిన్సిపాల్ తీరుపై విచారణ జరిపించి తక్షణమే బదిలీ చేయాలని, విధ్యార్థులు,అధ్యాపకులు, భయాందోళనకు గురవుతున్న విషయం పై విచారణ జరిపించాలని, విద్యాలయ పేరు ప్రతిష్టలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## స్వాతంత్ర సమరయోధలకు నివాళి

యానాం : యానాంకు ఎంతో ప్రాధాన్యం కలిగిన డెజ్యూర్ ట్రాన్స్ఫర్ డే వేడుకల సందర్భంగా స్వాతంత్ర సమరయోధలకు ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక మున్సిపల్ గాంధీపార్కులోని స్వాతంత్ర సమరయోధల స్మారక స్తూపానికి యానాం పరిపాలనాధికారి శివరాజ్కీనా, మున్సిపల్ కమిషనర్ జి. గౌరిసరోజాలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికిర లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దివీస్ కంపిని బట్టలు పంపిణి



భీమునిపట్నం: స్థానిక జీ వి ఎం సి హై స్కూల్ విద్యార్థులకు చిప్పాడ దీవిస్ లేబరేటరీ వారు నూట ఎనభై మంది విద్యార్థిని, విద్యార్థులకు రెండు జతల బట్టలు పంపిణి చేశారు. వాటిని హై స్కూల్ ప్రదానోపాధ్యాలు సిహెచ్ సింహచలం విద్యార్థులకు అందజేసారు. హెచ్ ఎం మాట్లాడుతూ దీవిస్ సంస్థ యొక్క సేవా గుణాన్ని కొనియాడారు.ఇలాంటి సేవా సంస్థలు పాటశాలలకు ఈ విదంగా విదంగా వితరణలను చేస్తే పాటశాల అబివృద్ధి వేగవంతం మవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాటశాల ఉపాధ్యాయులు సుజాత కుమారి,ఎ శ్రీనివాసరావు,అల్తి రామకృష్ణ, పండరీ నాథ్,ఎం రామకృష్ణ లు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం



భీమునిపట్నం: భీమిలి మండలం కాపులుప్పాడలో జీనా వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో రక్తదాన శిభిరం నిర్వహించారు ఈ శిభిరం లో 60 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఏ స్ రాజా బ్లడ్ బ్యాంకు కి అందించినట్లు శిభిర నిర్వాహకులు నాగోతి మహేష్ తెలియజేయారు .ఈ కార్యక్రమంలో జీనా ప్రతినిధులు రవికుమార్,వెంకట్ ,సాయి, చిన్నారావు ,ప్రసాద్ ,రాజేష్ ,అప్పలనర్సయ్య మరియు కె. నగరపాలెం ,కాపులుప్పాడ గ్రామ పెద్దలు తదితరాలు పాల్గున్నారు .ఈ శిభిరంలో రక్త దానం చేసిన దాతలు అందరికి జీనా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు



సింథియా: పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 47వ వార్డు ములగాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమాలను చేపట్టారు. ములగాడ అంగన్వాడీ టీచర్ సలోమి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. వారికి ప్రభుత్వం తరుపున పసుపుకుంకుమతో పాటు జాకెట్,చీరలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ..చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ముద్ర రుణాలు

## -ఎం ఎస్ ఎం ఈ జనరల్ డైరెక్టర్ చంద్రశేఖర్.




కాకినాడ: కాకినాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొరుమిల్లి బాల ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సత్య పంక్షన్ హాల్ నందు సూక్ష్మ చిన్న మధ్య తరహ పరిశ్రమ మరియు క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఇండస్ట్రియల్ అడ్వైజర్ , యన్.ఐ.ఎం.ఎస్. ఎం.ఈ.డైరెక్టర్ జెనరల్ డి.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్లస్టర్ విధానంలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు రాయితీతో కూడిన సదుపాయాలను కల్పించేందుకు ఎం ఎస్ ఎం ఈ తరపున కృషి చేస్తున్నమని, కాకినాడలో ప్రింటింగ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు రూ.20కోట్లు మంజూరు చేశామని ఇందులో 80 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించగా,పది శాతం రాష్ట్ర ప్రభుత్వం, మరో పది శాతాన్ని లబ్ధిదారులు భరించాల్సి ఉందన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

కాకినాడ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోరుమిల్లి బాల ప్రసాద్ మాట్లాడుతూ ...కాకినాడ నగరంలో సుమారు 200 మందికి పైగా ప్రింటర్స్ ఉన్నారని, సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అనేక ప్రింటింగ్ పనులు విజయవాడ ,హైదరాబాద్కు తరలిపోతున్న యన్నారు. ప్రతియేటా పది కోట్ల రూపాయల మేర ఈవిధమైన పనులు తరలి పోవడంతో కాకినాడలోని ప్రింటింగ్ యజమానులు పనుల్లేక పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చంద్రశేఖర్ కాకినాడ లో ఏర్పాటుచేసిన క్లస్టర్ వలన ప్రింటింగ్ పై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ కూడా ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. కాకినాడలో ప్రింటింగ్ ఏర్పాటుకు సహకరించిన డైరెక్టర్ చంద్రశేఖర్ ఎం ఎస్ అధికారులు సిండికేట్ బ్యాంకు అధికారులు తదితరులకు ఆయన సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియస్తూ శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ముద్రలోన్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున వంద మందికి ముద్రలోన్ చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుధాకర్, డి ఐ సి జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, సిండికేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్లు కేవిఎన్ మూర్తి, కృష్ణ మోహన్,ఎమ్ఇటి అసిస్టెంట్ డైరెక్టర్ మూర్తి, కనకదుర్గ, వెంకట్రావు, డేవిడ్ సుందరరావు, ఆటోక్లస్టర్ ప్రెసిడెంట్ తలటంసత్తిబాబు,అధిక సంఖ్యలో ఆటోనగర్ క్లస్టర్ కాకినాడ ఎస్. పి.వి.సిఎఫ్ సి వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ప్రింటింగ్ క్లస్టర్ కాకినాడ ఎస్. పి.వి.సిఎఫ్ సి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు తగిన గుర్తింపు



విశాఖపట్నం: అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ అనే నేను విశాఖపట్నంలో నివసిస్తున్నాను. గత 27 సంవత్సరాలుగా విశాఖ మహా నగరంలో పలు స్వచ్ఛంధ సంస్థల ద్వారా నిస్వార్థంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ తద్వారా సంఘసేవ, సామాజిక సేవ, సాంస్కృతిక సేవ, ఆధ్యాత్మిక సేవలు చేస్తున్నాను. నా సేవలను గుర్తించి ఆగస్టు 15వ తేదీన పోలీస్ బ్యారెక్స్లో నిర్వహించిన 73వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో నాకు ప్రశంసాపత్రంతో కూడిన అవార్డును గౌరవ రాష్ట్రమంత్రి వర్యులు మోపిదేవి వెంకటరమణ, విశాఖపట్నం జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్ల చేతులమీదుగా ప్రభుత్వ పురస్కారాన్ని అందుకున్నాను. నాకు ఈ పురస్కారం ఇచ్చినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్రెడ్డి వారికి, రాష్ట్రమంత్రివర్యులు మోపిదేవి వెంకటరమణ వారికి, జిల్లా కలెక్టర్ వారికి, నగర పోలీస్ కమిషనర్ వారికి, జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వ అధికారులకు నా తరపున హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# కలిగొట్ల స్నిగ్ధ జయంతి సందర్బంగా పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణి




భీమునిపట్నం: పేద విద్యార్థుల కు నిరంతరం సేవా కార్యక్రమాలు అదించే సేవా సంస్థలు కొన్నే ఉంటాయని వాటి లో స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఒకటని ఈ సమావేశం కి ముఖ్యఅతిదిగా విచ్చేసిన ఎం.ఎల్ సి పి.రఘువర్మ అన్నారు. స్థానిక చిన్నబజార్ లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి అద్యక్షతన ఆయన కుమార్తె స్నిగ్ధ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన తన మాట్లాడారు ఈ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది పేదవారు ప్రయోజనం పొందు తున్నారని వారు ఈ అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు చాలామందికి ఫీజులతో పాటు సహాయ సహకారాలు అందిస్తున్నామని అలాగే నిరుద్యోగ యువతకు కంప్యూటర్ శిక్షణ, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలు నిరహిస్తున్నామని, పేద విద్యార్థులకు దుస్తులు, ఆట సామగ్రి .స్కూల్ బ్యాగ్ లు బస్సు పాస్ లు అందజేయడం జరుగుతున్నాదని, పేద మహిళలకు ఆర్య కుట్టు లో శిక్షణా కార్యక్రమం ను మొదలు పెడుతున్నామని, ఈ ఏడాది తమ ఫౌండేషన్ ద్వారా చదివి పదవ తరగతి లో ఉత్తీర్ణత సాధించిన పదిమంది విద్యార్థులకు ఐదు వేలు నగదు ప్రోత్సాహకాన్ని అలాగే జే వి అగ్రహారం ఎం పి యు పి పాటసాల విద్యార్థు లకు వంద భోజనం ప్లేట్లు లను ముఖ్యఅతిది రఘువర్మ, ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇ.ఎన్. టి. వైద్యులు తాతారావు, కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సభ్యులు కె ఎస్ ఎన్ మూర్తి, కె.వి. బానోజిరావు, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


# ప్రమాదరహిత జిల్లాగా తూర్పును నిలపడమే ధ్యేయం

## - ఉప రవాణా కమీషనర్ ప్రతాప్

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లాను ప్రమాదరహిత జిల్లాగా నిలపడమే ధ్యేయమని తూర్పుగోదావరి జిల్లా ఉపరవాణా కమిషనర్ సిహెచ్.ప్రతాప్ అన్నారు.శుక్రవారం డిటిసి కార్యాల యంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణాలో భాగంగా జిల్లాలో వాహన చట్టం అమలు కఠినతరం చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో పాఠశాల బస్సులు ఏపీఎంవి రూల్ 185(జి) అనుసరించి వాహనం మంచి కండీషన్లో ఉండాలని,పాఠశాల బస్సు నడుపుటకు సుమారు 5సం॥ల అనుభవం కలిగి 60సం॥ నిండరాదన్నారు.అలాగే స్కూల్ పిల్లలను పరిమితికి మించి ఎక్కించరాదని, అటెండర్ తప్పనిసరిగా ఉండాలని, ముఖ్యంగా 60కి.మీ వేగం మించి నడపరాదన్నారు.ఫిట్ నెస్ (ఎఫ్సీ)లేకుండా వాహనం నడిపితే స్కూల్ యాజమాన్యం, స్కూల్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అలాగే రూల్ 389(ఏ) ప్రకారం 12సం॥ల లోపు స్కూల్ పిల్లలను త్రీ సీటర్ ఆటోలో 6గురు,4సీటర్ ఆటోలో 8మంది తీసుకెళ్ళాలన్నారు. మైనర్ పిల్లకు వాహనాలు నడపడానికి ఇచ్చిన తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగ మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు.అపసవ్యదిశ (వ్రాంగ్ వే)లో వాహనం నడిపితే రూ.2వేలు జరిమానా, రవాణా వాహనాలలో ప్రయాణికులను ఎక్కించుకొంటే డ్రైవర్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు.




## సత్యదేవునికి రూ.4.40 కోట్లతో వజ్ర కిరీటము తయారికీ ఆమోదం




సత్యదేవుని వజ్రకిరీటం నమూనా చిత్రం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో రత్నగిరి వాసుడైన శ్రీ సత్యదేవునికి రూ.4.40 కోట్లతో వజ్రకిరీటం తయారీకి దేవాదాయ కమీషనర్ నుండి అనుమతి లభించిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.వి.సురేష్ బాబు తెలిపారు. అయితే దీనికి సంభందించిన నగదును భక్తుల నుండి విరాళాలు రూపంలో సేకరించడానికి చర్యలు తీసుకోవాలని కమీషనర్ నుండి వచ్చిన ఉత్తర్వులలో పేర్కొన్నట్లు తెలిపారు.అయితే దీనికి సంభంధమైన ప్రత్యేక ఖాతాను ఏర్పాటు చేసి అంచనా వ్యయంలో 50 శాతం సమకూరిన తరువాత తిరుమల తిరుపతి దేవస్థానం కు చెందిన ఆభరణముల తయారీ సంస్థకు వజ్రకిరీటము తయారీని అప్పగించాలని తెలిపారు.అయితే దీనికి సంభంధమైన వివరాలు తెలియజేస్తూ వజ్రకిరీట నమూనాను విడుదల చేసారు.ఈ సందర్భంగా శ్రీ స్వామివారి వజ్రకిరీటం తయారీకి దాతలు ముందుకు రావాలని ఈవో సురేష్ బాబు కోరారు.

## ఎన్టిఆర్ గృహ లబ్దిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



సింథియా: హుద్హుద్ తుఫాను బాధితులకు నిర్మించి ఇచ్చిన ఎన్టిఆర్ గృహసముదాయాలలో తిష్ట వేసిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నేషనల్ ఫోరం ఫర్ షోషల్ జస్టిస్ జాతీయ యువజన ప్రధాన కార్యదర్శి అనపర్తి సైదా సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మేరకు సైదాసుదర్శన్ ఆధ్వర్యంలో సభ్యులు ఎల్ చిన్నారావు, రామకృష్ణ, కె.కృష్ణ, రమణమ్మలు జిల్లా కలెక్టర్, జీవీయంసీ కమీషనర్, జోన్-4 ప్రధాన వైద్యాధికారి ఎఎమ్హెచ్ఓ రాజేష్ను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రాలను అందజేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ హుద్హుద్ తుఫాను బాధితులకు జీవీయంసీ 49వ వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీలో సుమారు 300 ఇళ్ళను సం.క్రితం మంజూరు చేసారని. అయితే లబ్దిదారుల సమస్యలను మాత్రం పట్టించుకోకపోవడం వలన చెత్తపేరుకుపోయి దోమలు చేరి నివాసితులు అనారోగ్యం పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. మంచినీరు కూడా కలుషిత నీరు రావడంతో దగ్గు జ్వరాలబారిన పడి ఆసుపత్రిపాలవుతున్నారని వాపోయారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కాలనీలో జీవీయంసీ అధికారులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై ఘనంగా ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు

- జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఈవో సురేష్ బాబు.
- సుమారు 6,000 మంది పైగా మహిళలు పాల్గొన్నారు.
- పూజా సామగ్రిని సమకూర్చిన దేవస్థానం అధికారులు.
- పూజ అనంతరం భక్తులకు అన్నదాన పథకంలో ఉచిత బోజన ఏర్పాట్లు చేసిన దేవస్థానం అధికారులు.



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శ్రావణమాసము మూడవ శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మి పూజ ఘనంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన సుమారు 6,000 మంది మహిళలు భక్తి శ్రద్ధలతో ఈ పూజ అచరించారు.స్వామివారి నిత్యకల్యాణ మండపంలో దేవస్థానం వారు ఉచిత సామూహిక వరలక్ష్మి పూజలు నిర్వహించారు.ఉదయం 9.30 గంటలకు దేవస్థానం ఈవో ఎం.వి.సురేష్ బాబు దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పండితులు విఘ్నేశ్వర పూజ నిర్వహించారు. అనంతరంశ్రీ సత్యదేవుడు, అమ్మవారికి పూజలు చేశారు.వేదపండితుల వేదస్వస్తితో వరలక్ష్మి పూజ ప్రారంభించారు.వరలక్ష్మి అమ్మవారికి పండితులు శాస్త్రోక్తంగా అష్టోత్తర పూజలు చేశారు.పూజలో పాల్గొన్న మహిళలతో కూడా పూజ చేయించి వ్రతకథను చదివి వినిపించారు.చివరలో వరలక్ష్మి అమ్మవారికి , సత్యదేవుడు,అమ్మవార్లకు నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఆద్వర్యంలో దేవస్థానం వేదపండితులు ముష్టి.కామశాస్త్రి,గొల్లపల్లి. శ్రీనివాస సుబ్రహ్మణ్య ఘనాపాఠి మరియు వ్రతపురోహిత ప్రముఖులు ముత్య. సత్యనారాయణ, నాగాభట్ల. కామేశ్వరరావు, చామర్తి.కన్నబాబు తదితరులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ పూజలో పాల్గొన్న మహిళలు కొబ్బరికాయ,అరటిపళ్ళు,పువ్వులు మాత్రమే తమ తెచ్చుకోగా దేవస్థానం వారు పసుపు, కుంకుమ,హారతికర్పూరం, అగరు వత్తులు,పత్రి, అక్షింతలు,తమలపాకులు, వరలక్ష్మి రాగి రూపు, జాకెట్టుముక్క,తోరణము. సత్యదేవుని ప్రసాదం100 గ్రాముల ప్యాకెట్ వారికి అందచేశారు.పూజ కార్యక్రమం అనంతరం మహిళల ందరూ సత్యదేవుని దర్శనం చేసుకున్నారు.వీరికి అన్నదాన పథకంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఏసీ రమేష్ బాబు,ఏఈవో ఎమ్. కె.టి.వి.కె.ప్రసాద్, సూపపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్,కోటమర్తి. సతీష్,టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి.లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లు చేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజపాయి ప్రధమ వర్ధంతి



సింథియా: భారత మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్బిహారీ వాజపాయి ప్రధమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రకార్య నిర్వాహక సభ్యులు పొలిమేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీయంసీ 47వ వార్డు జింక్ ఆంజినేయస్వామి ఆలయం సమీపంలోని స్వామివివేకనంద విగ్రహం వద్ద శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాజపాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అటువంటి మహొన్నత వ్యక్తిని దేశం కోల్పోవడం దురదృష్టమ న్నారు. అన్నిరాష్ట్రాలను కలుపుతూ ఏర్పాటుచేసిన జాతీయరహదారులతో పాటు, ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించి ఉత్తమ పార్లమెంటేరియన్గా, ఉత్తమ ప్రధానిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహావ్యక్తి వాజపాయి అని కొనియాడారు. ఆయన అడుగుజాడలలో ప్రతీ ఒక్కరూ నడవాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత భాజపానాయకులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కె.విజయబాబు, వార్డు భాజపా అద్యక్షుడు ఎల్.గురుమూర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు కొంపెల్ల. మూర్తి,కుచిబోట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసి రమేష్ బాబు,దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు కొత్త.కొండబాబు, ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అందజేసారు.

# పోర్టు హైస్కూల్‌ను కొనసాగించాలి

కలెక్టర్‌కు కె.కె.రాజు వినతి



విశాఖ సిటీ : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 34 వార్డు సాలిగ్రామపురంలో ఉన్న పోర్టు హైస్కూల్‌ను మూసివేయకుండా యధావిధిగా కొనసాగించాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వినయ్ చంద్‌కు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు వినతిపత్రం అందజేసారు . ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించినట్లు కె కె రాజు తెలిపారు.

## వైద్య సేవలపై గవర్నర్ ఆరా!

విజయవాడ్: ప్రభుత్వాసుపత్రిలో వివిధ విభాగాలను శుక్రవారం ఏపీ గవర్నర్ బిస్వ భూషణ్ హరిచందన్ పరిశీలించారు. పేదలకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. వార్డుల్లో రోగులను పరామర్శించి యోగాక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### గిరిజన ప్రాంతానికి చేరువలో

# గిరిజన వర్సిటీ నిర్వహణ

- అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటుకు కృషి
- కేంద్రీయ గిరిజన వర్సిటీ మెంటార్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని గిరిజనులకు చేరువలో నెలకొల్పే అవకాశం ఉంటుందని గిరిజన వర్సిటీ మెంటార్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. అత్యున్నత ప్రమాణాలతో కేంద్రీయ గిరిజన వర్సిటీ నిర్వహణ జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ఆయన తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. తాత్కాలికంగా విజయనగరంలో ఏయూ పీజీ కేంద్రం, ఏయూలోని డెల్టాస్టడీస్ కేంద్రాలను ట్రాన్సిట్ క్యాంపస్‌గా పరిశీలిస్తున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం సూచించిన ప్రదేశంతో తాత్కాలిక క్యాంపస్ ఏర్పాటు జరుగుతుందన్నారు. గిరి జనులకు ఉపయుక్తంగా, వారికి చేరువలో గిరిజన వర్సిటీ క్యాంపస్ ఉండే అవకాశం ఉంటుంద న్నారు. తాను మెంటార్‌గా నియమితులైన తరువాత మూడో దశ ప్రవేశాలను విజయ వంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. మెత్తం 7 కోర్సుల్లో 140 మంది విద్యార్థులు ప్రవేశం పొందార న్నారు. ఈ నెలాఖరునుంచి తరగ తులను ప్రారంభిస్తామన్నారు. గిరిజన వర్సి టీకి అవసరమైన బోధన సిబ్బందిని ప్రభుత్వ కళాశాలలు, ఏయూ అనుబంధ కళాశాలల నుంచి ర్యాటిఫికేషన్ జరిగిన సిబ్బంది సేవలు పొందడం జరుగుతుందన్నారు. విశాఖ నగరంలో ఉన్న ఎస్-ఎస్ఆర్‌డిసి భవనం కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఎంతో అనుకూలంగా ఉం టుందన్నారు. ఈ భవనాన్ని గిరిజన వర్సిటీకి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరనున్నామని తెలిపారు. రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి సహకారం కోరతామన్నారు. తద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కేంద్రీయ గిరిజ వర్సిటీ ఏర్పాటుకు ఆరంభం జరుగుతుందన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు



శ్రీకాకుళం : దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు మరియు పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రిష్ణదాస్‌తో కలసి అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శ్రీకూర్మం, అరసవల్లి, శ్రీముఖలింగంతో కలపి మూడు ప్రముఖ దేవాలయాలు వున్నాయని అన్నారు.

వాటిని అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సూర్యదేవాలయం కేవలం శ్రీకాకుళంలోనే వున్నదన్నారు. ఈ దేవాలయ విశిష్టతను తెలియచేయవలసిన ఆవశ్యకత వున్నదన్నారు. సాలిహుండం, బారువ బీచ్‌ను అరకు, బొర్రా గుహలతో సమానంగా అభివృద్ధి పరచనున్నామని తెలిపారు. దేవాలయాలతో పాటు పర్యాటకంగాను జిల్లాను అభివృద్ధిచేస్తామని, ఉత్తరాంధ్రను పర్యాటకంగా అభివృద్ధి పరచి రాష్ట్రంలోనే ప్రధమస్థానంలో నిలుపుతామన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులు జిల్లాలో ఉన్నారని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న స్టేడియంలను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడలు టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. జిల్లాలోని పురాతన దేవాలయాలను సైతం పునరుద్ధరణ చేస్తామన్నారు. పారదర్శకంగాను, అవినీతిరహితంగాను పరిపాలన సాగిస్తున్నామన్నారు. ముందుగా దేవాలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రులు స్వామి వారి దర్శనాన్ని చేసుకోగా, వారికి ఆశీర్వచనాలను అందించారు. అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, సాందీప్ శర్మ, రంజిత్ శర్మలు శ్రీ సూర్యనారాయణ స్వామి వారి చిత్రపటాన్ని అందించి, పట్టుబట్టలను బహూకరణ చేసారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘసేవకులు, ఇంటాక్ సభ్యులు మంత్రి వెంకటస్వామి రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు మరియు పర్యాటక శాఖా మంత్రులకు శాలువ కప్పి సన్మానించారు.

ఈ కార్యక్రమానికి పలాస శాసన సభ్యులు డా. సీదిరి అప్పలరాజు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్తి, డి.ఎస్.పి. శ్రీనివాస చక్రవర్తి, దేవాదాయ శాఖ సహాయ కమీషనరు వై.భద్రాజీ, ఇ.ఓ. వి.హరిసూర్య ప్రకాష్, తదితరులు హాజరైనారు.

# స్వచ్ఛభారత్ నిర్మాణానికి హెచ్‌పిసియల్ సహకారం



గాజువాక: మహాత్మాగాంధీ కలలుగన్నట్లుగా స్వచ్ఛమైన భారతదేశాన్ని నిర్మించడానికి హెచ్‌పిసియల్ విశాఖ రిఫైనరీ పూర్తి సహకరాన్నందిస్తుందని హెచ్‌పిసియల్ కార్యనిర్వాహక డైరెక్టర్ రతన్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ (విశాఖరిఫైనరీ)సంస్థలో స్వచ్ఛభారత్ పోర్ట్‌నైట్-2019 వేడుకలను (ఆగష్టు 16వ తేదీనుంచి 31వరకు నిర్వహించే) స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు జీవీయంసీ సహకారంతో స్వచ్ఛభారత్ పఖ్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పరిశుభ్రత, స్వచ్ఛభారత్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞలను ఉద్యోగులతో చేయించారు. ఇంగ్లీషులో వి.రతన్‌రాజ్, తెలుగులో పి.వి.బిరావు, హిందీలో వైశ్రీరాములు ఈ ప్రతిజ్ఞలను చేయించారు. అనంతరం విశాఖపట్నంలో పరిశుభ్రత, ఆరోగ్యం పై ప్రజలకు అవగాహన కల్పించడానికి 10స్వచ్ఛరాత్స్, 2మెగా డిజిటల్ స్క్రీన్ వెహికల్స్, కరపత్రాలు, ప్లకార్డులు, ఆటో రిక్షా స్టిక్కర్లు, డోర్ స్టిక్కర్లు విడుదల చేసారు. జీవీయంసీ సమన్వయంతో హెచ్‌పిసియల్ నిర్వహించే కార్యక్రమాలను మేనేజర్ (పి.ఆర్) ఎం.కె.వి.ఎల్ నరసింహం వివరించారు. జోన్-4జెడ్సీ సింహాచలం, సి.ఎం.ఓ డాక్టర్ హేమంత్‌లు మాట్లాడుతూ హెచ్‌పిసియల్ నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమాలను ప్రశంసించారు. హెచ్‌పిసియల్ నిర్వహించే కార్యక్రమాలకు జీవీయంసీ ఎల్లప్పుడూ సహాయ సహకారాలనందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు పివిబిరావు, వై.శ్రీరాములు, రామకృష్ణ, ఎన్.రామచంద్రన్, బి.ఎన్‌రావు, ఉద్యోగులు, ల్యాబ్ స్టాఫ్స్, మొబైల్ మెడికల్ యూనిట్స్ స్టాఫ్, డాన్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రవిశాస్త్రికే పట్టం కట్టిన కపిల్‌దేవ్

2021 టీ20 ప్రపంచకప్ వరకు పదవిలో కొనసాగనున్న శాస్త్రి



ముంబయి: అనుకున్నదే జరిగింది. టీమిండియా ప్రధాన కోచ్‌గా రవిశాస్త్రి తిరిగి నియామకం అయ్యారు. కపిల్‌దేవ్ నేతృత్వంలోని క్రికెట్ సలహా కమిటీ ఆయనకే మొగ్గు చూపింది. కమిటీ సభ్యులు అన్షుమన్ గైక్వాడ్, శాంతా రంగస్వామి భారతీయ కోచ్‌కే ఓటు వేశారు. భారత్‌లో 2021 వరకు జరిగే టీ20 ప్రపంచకప్ వరకు శాస్త్రి ఈ పదవిలో కొనసాగుతారు. ఆయన జాతీయ జట్టుతో కలవడం ఇది నాలుగో సారి. తొలుత క్రికెట్ మేనేజర్ (బంగ్లాదేశ్ పర్యటన-2007)గా, రెండోసారి టీమిండియా డైరెక్టర్ (2014-16)గా, మూడోసారి (2017-2019) కోచ్‌గా పనిచేసిన సంగతి తెలిసిందే.

టీమిండియా మాజీ ఆటగాళ్లు రాబిన్ సింగ్, లాల్‌చంద్ రాజ్‌పుత్, న్యూజిలాండ్ మాజీ కోచ్ మైక్ హెసన్, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ టామ్ మూడీతో పోటీలో రవిశాస్త్రి గెలిచారు. విండీస్ మాజీ క్రికెటర్, అఫ్ఘాన్ కోచ్ ఫిల్ సిమన్స్ వ్యక్తిగత కారణాలతో పోటీ నుంచి తప్పుకున్నారు. పోటీలో మూడో స్థానంలో టామ్ మూడీ, రెండో స్థానంలో మైక్ హెసన్ నిలిచారు. మీరంతా అనుకున్నట్టుగా రవిశాస్త్రి అగ్రస్థానంలో ఉన్నారు. పోటీ మాత్రం చాలా హోరాహోరీగా సాగింది అని కపిల్‌దేవ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

# వచ్చేవారం నుంచి పాఠశాలల పునః ప్రారంభం

ప్రాణనష్టమేదీ జరగలేదు .. జమ్మూకశ్మీర్ చీఫ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం




శ్రీనగర్: ఆర్టికల్ 370 రద్దు, రాష్ట్ర పునర్విభజన తర్వాత జమ్మూకశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులు దాదాపు అదుపులోకి వచ్చాయి. దీంతో శుక్రవారం నుంచే జమ్మూకశ్మీర్ ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పనిచేశాయి. పాఠశాలల సైతం వచ్చే వారం నుంచి ప్రారంభమవుతాయని జమ్మూకశ్మీర్ ప్రధాన కార్యదర్శి బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. వారాంతం తర్వాత ప్రాంతాల వారీగా పాఠశాలలు తెరుచుకోనున్నాయని చెప్పారు. ఈ మేరకు రాష్ట్రంలోని పరిస్థితులపై ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 370 రద్దు, రాష్ట్ర పునర్విభజన రద్దు అనంతరం ఆగస్టు 5 నుంచి విధించిన ఆంక్షల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టంచేశారు. మొత్తం 12 జిల్లాల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని, కేవలం 5 జిల్లాల్లో మాత్రమే స్వల్ప ఆంక్షలు కొనసాగుతున్నాయని వివరించారు. మరోవైపు టెలిఫోన్ సేవలు సైతం దశలవారీగా అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు.






# జనసేనను ఏపార్టీలోనూ విలీనం చెయ్యను



విజయవాడ : లోక్‌సభ పరిధిలోని జనసైనికులతో పవన్ కళ్యాణ్ సమావేశం. ఎన్నికల్లో ఓడిపోయామన్న బాధ లేదన్న పవన్.. పోరాటంలో ఓ అడుగు ముందుకు వేశామని అనుకుంటున్నాను అన్న జనసేనాని. తన సినిమా, రాజకీయ ప్రయాణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్. సగటు మనిషిలా బతుకుదామనుకున్నానని.. కానీ అనుకోకుండా సినిమాలు, రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో విజయవాడ లోక్‌సభ పరిధిలోని జనసైనికులతో సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఆసక్తికర విషయాలు చెప్పారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వాడిని.. జీవితంలోనూ సాదాసీదాగా ఉందామనుకున్నాను అన్నారు జనసేనాని. తర్వాత అనుకోకుండా సినిమాల్లోకి వచ్చానని.. తర్వాత నిజాయితీగా సంపాదించేవాళ్లు పడుతున్న కష్టాలను చూశానన్నారు. దౌర్జన్యాలు చేసేవాళ్లు సమాజంలో ఎక్కువయ్యారని.. అవన్నీ చూసినప్పుడు ఆవేదన కలిగిందన్నారు. ఆ వెంటనే రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మారిపోయిందని.. స్వార్థ రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు. తనను ఆదరించి.. అభిమానించే వాళ్లు దేశవ్యాప్తంగా చాలామంది ఉన్నారని.. తనకు విలాసవంతమైన జీవితం అనుభవించే అవకాశం ఉందన్నారు పవన్. డబ్బు కూడా బాగా సంపాదించుకోవచ్చని.. ఇలాగే బతికి చనిపోవచ్చు.. కానీ తాను అలా బతకలేనన్నారు. 2014లో పార్టీ పెట్టిన సమయంలో తన వెంట కొద్దిమంది మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. ఎన్నికల తర్వాత అందరూ ఓడిపోయామని బాధపడుతున్నారని.. తనకు ఆ బాధలేదని.. పోరాటంలో ఓ అడుగు ముందుకేశామని అనుకుంటున్నానని.. అందులో ఓటమి లేదన్నారు. ప్రజలకు అన్యాయం జరగకూడదని జనసేన పార్టీని పెట్టానన్నారు జనసేన అధినేత. ఆ ప్రయాణంలో ఒడిదుడుకులు, అపజయాలు ఉంటాయి.. అవి జనసేనను అధికారంలో నిలబెడుతుందేమోనన్నారు. తన ఊపిరి ఉన్నంత వరకు పార్టీని నడిపిస్తానని.. అధికారం రావాలని పట్టు పట్టను.. ప్రజలకు న్యాయం చేయాలని పట్టు పడతానన్నారు. కిందిస్థాయి నుంచి ఎదగాలనే రాజకీయాల్లోకి వచ్చానని.. రాజకీయాల్లో ఉండాలంటే మాట నియంత్రణ ఉండాలని జనసైనికులకు సూచించారు. సోషల్ మీడియాను బజారులో తిట్టుకున్నట్లుగా మార్చేయకండని హితవు పలికారు. పార్టీ కొన్ని నిర్ణయాలు తీసుకుంటుందని.. ఒకవేళ ఎవరికైనా కొన్ని భావనలు ఉంటే వాటిని పార్టీకి చెప్పమని సూచించారు. జనసేన పార్టీని తమ పార్టీలో కలిపేయని గతంలో తనపై ఒత్తిడి వచ్చిందన్నారు పవన్ కళ్యాణ్. జనసేనను ఏ పార్టీలోనూ విలీనం చేసే ప్రసక్తే లేదన్నారు.. తన తలపై తుపాకీ గురి పెట్టి బెదిరించినా విలీనం చేయనన్నారు. తెలుగు దేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటానికి పెట్టిన పార్టీ.. టీఆర్ఎస్ తెలంగాణ హక్కుల సాధన కోసం పెట్టారు.. ఓ పార్టీ మా నాన్న ముఖ్యమంత్రి.. నేనూ సీఎం అయ్యానుఅంటూ జగన్‌పై సెటైర్లు పేల్చారు పవన్ కళ్యాణ్. జనసేన పార్టీని మాత్రం జాతి సమగ్రతని కాపాడటానికి, మానవతా విలువల కోసం జనసేన పార్టీని పెట్టానన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com